

తండ్రి గౌరవం కోసం ఒకరు.. ఆస్తుల కోసం మరొకరు!... సోమిరెడ్డి ఆసక్తికర విశ్లేషణ 2లో

# అఖండ భూమి


AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




నీటిని వృధా చేస్తే మానవ మనుగడకే ముప్పు:మంత్రి సీతక్క


ప్రచురణ : కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 25 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08 సోమవారం 23-03-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## నంది అవార్డులపై కీలక ప్రకటన చేసిన ఏపీ మంత్రి కందుల దుర్గేశ్



- ఆంధ్రప్రదేశ్‌లో కొంతకాలంగా నిలిచిపోయిన ప్రతిష్ఠాత్మక నంది అవార్డులను త్వరలోనే పునఃప్రారంభిస్తామని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటకం, సాంస్కృతిక శాఖల మంత్రి కందుల దుర్గేశ్ స్పష్టం చేశారు.
- విశాఖపట్నంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక ప్రకటన చేశారు.
- చలనచిత్ర, టీవీ, నాటక రంగాలకు చెందిన కళాకారులకు గౌరవం, గుర్తింపు అందించడంలో ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌లో కొంతకాలంగా నిలిచిపోయిన ప్రతిష్ఠాత్మక నంది అవార్డులను త్వరలోనే పునఃప్రారంభిస్తామని మిగతా 2లో

## “చంద్రబాబు తప్పులను టీవీ5 ఛానల్ కప్పిపుచ్చుతుంది.

### బీఆర్ నాయుడు భక్తుల మనోభావాలను దెబ్బతీశారు’

- భగవద్గీతపై బీఆర్ నాయుడు అహంకారంతో మాట్లాడారని.. భక్తుల మనోభావాలను దెబ్బతీశారని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మండిపడ్డారు.
- తిరుపతి ప్రతిష్ఠని చంద్రబాబు మంట కలిపారని.. బీఆర్ నాయుడు అసభ్య వీడియోలు బయటకు వచ్చిన తర్వాత కూడా ఆయనను ఎందుకు టీటీడీ చైర్మన్‌గా కొనసాగిస్తున్నారంటూ వరుదు కళ్యాణి ప్రశ్నించారు.



భగవద్గీతపై బీఆర్ నాయుడు అహంకారంతో మాట్లాడారని.. భక్తుల మనోభావాలను దెబ్బతీశారని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మండిపడ్డారు. మిగతా 2లో

### శెట్టి బలిజల పితామహుడిగా పేరుగాంచిన

## వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగ నిర్వహించాలి

### రాష్ట్ర వ్యాప్తంగా దొమ్మేడి జయంత్యోత్సవం

- రాజమండ్రిలో రాష్ట్ర స్థాయి జయంతి
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం
- సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్ కు మంత్రి సవిత ధన్యవాదాలు
- కోనసీమలో అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి, వారి ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధుడు దొమ్మేటి వెంకటరెడ్డి అని, ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా, అధికారికంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు.



కోనసీమలో అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి, వారి ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధుడు దొమ్మేటి వెంకటరెడ్డి అని, ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా, అధికారికంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. మిగతా 2లో

## రూపాయి పతనం.. సామాన్యుడిపై ధరల భారం



- రోజు రోజుకు దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతోందని, రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే 100కు చేరువవుతుండటం ఆందోళనకరమని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ విమర్శించారు.
- పారిశ్రామిక ఇంధన ధరల పెరుగుదల కేవలం గణాంకాలు మాత్రమే కాదని, అవి రాబోయే భారీ ద్రవ్యోల్బణానికి స్పష్టమైన సంకేతాలని హెచ్చరిస్తూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

రోజు రోజుకు దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతోందని, రూపాయి విలువ మిగతా 2లో

### హైదరాబాద్ నిర్మాణంలో


## మా పాత్ర కీలకం

### హైదరాబాద్‌కు అనేక విద్యాసంస్థలు తీసుకువచ్చా

### బిల్ గేట్స్ నుంచి బిల్ క్లింటన్ వరకు..

### గ్రీన్ ఎనర్జీలో అగ్రగామిగా ఏపీ

- పేదలకు అండగా సేవలు.. ధర్మప్రచారానికి పెద్దపీట
- శ్రీవారి సేవకుల సేవలను వినియోగించుకోవాలి
- హైదరాబాద్‌కు అనేక విద్యాసంస్థలు, నల్సార్, ట్రిపుల్ ఐటీ తీసుకువచ్చానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.
- గతంలో కేవలం మంజీరా నుంచే తాగునీరు వచ్చేదని పేర్కొన్నారు.
- కేవలం 9 నెలల్లోనే కృష్ణా నది నుంచి తాగునీరు తీసుకొచ్చామని తెలిపారు.
- అప్పట్లో ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో హైదరాబాద్ పేరు ఉండేదని వివరించారు.
- హైదరాబాద్‌కు బిల్ క్లింటన్‌ను తీసుకొచ్చానని పేర్కొన్నారు.
- హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఐఎస్‌బీలో సౌత్ ఏసియా లెర్నింగ్ సమ్మిట్ నిర్వహించారు.
- ఏఐ వినియోగం, విస్తరణ లక్ష్యంగా సదస్సులో చర్చించారు.



హైదరాబాద్‌కు అనేక విద్యాసంస్థలు, నల్సార్, ట్రిపుల్ ఐటీ తీసుకువచ్చానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.గతంలో కేవలం మంజీరా నుంచే తాగునీరు వచ్చేదని పేర్కొన్నారు. కేవలం 9 నెలల్లోనే కృష్ణా నది నుంచి తాగునీరు తీసుకొచ్చామని తెలిపారు. అప్పట్లో ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో హైదరాబాద్ పేరు ఉండేదని వివరించారు. హైదరాబాద్‌కు మిగతా 2లో

### రాజకీయ ఒత్తిళ్లతోనే

## బోట్లు వదిలిపెట్టారు: కాకాణి

కూటమి ప్రభుత్వం మత్స్యకారులపై అమానుషంగా వ్యవహరిస్తుందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు.

రాష్ట్ర మత్స్యకారులు నిర్బంధించిన తమిళనాడు బోట్లను రాజకీయ లబ్ధి కోసం వదలిపెట్టేశారన్నారు నెల్లూరులో ఆయన ప్రెస్‌మీట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న స్వార్థపూరిత రాజకీయాలను ఎండగట్టారు.


తమిళనాడు నుంచి బోట్లు వచ్చి రాష్ట్ర మత్స్య సంపదని అక్రమంగా దోచుకుంటున్నాయని దీంతో రాష్ట్ర మత్స్యకారులు ప్రాణాలకు తెగించి నాలుగు బోట్లు పట్టుకున్నారన్నారు.



కూటమి ప్రభుత్వం మత్స్యకారులపై అమానుషంగా వ్యవహరిస్తుందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర మత్స్యకారులు నిర్బంధించిన తమిళనాడు బోట్లను రాజకీయ లబ్ధి కోసం వదలిపెట్టేశారన్నారు ఆరోజు( ఆదివారం) నెల్లూరులో ఆయన ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం మిగతా 2లో

## 48గంటల్లో హోర్ముజ్‌ను తెరవాలి.. లేదంటే నాశనమే

- ఇరాన్ తీరుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.
- రాబోయే 48 గంటల్లోగా హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరవకపోతే ఇరాన్‌లోని అతిపెద్ద విద్యుత్ కేంద్రాలతో పాటు పలు కీలక ప్లాంట్లను బాంబులతో నేలమట్టం చేస్తామని ఆయన హెచ్చరించారు



ఇరాన్ తీరుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాబోయే 48 గంటల్లోగా హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరవకపోతే మిగతా 2లో

## శత్రువుల కళ్లు బైర్లుకమ్మే దెబ్బ కొట్టాం: సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేని

- డీగో గార్సియా దీవిపై మేం దాడి చేయలేదు.. మా క్షిపణి పరిధి 2 వేల కిలోమీటర్లే
- పశ్చిమాసియా లో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ, ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేని శత్రువులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.



పశ్చిమాసియా లో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ, ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేని శత్రువులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.ఇరాన్ కొత్త సంవత్సరం ‘నౌరోజ్’ వేడుకల సందర్భంగా దేశ ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. మిగతా 2లో

## ఇలాంటి వ్యక్తిని సంఘ బహిష్కరణ చేయాలి



- ఉత్తరాంధ్రను ఉత్తుత్తి ఆంధ్రగా మార్చారు
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి రెండు కళ్లు
- వ్యవస్థలను భ్రష్టుపట్టించే సైకో మనస్తత్వం

సమాజం పట్ల, కన్నతల్లి, తోబుట్టువు పట్ల కనీస కనికరం, గౌరవం లేని వ్యక్తి నాయకుడిగా ఎలా రాణిస్తారని వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఓటమి తర్వాత కూడా జగన్ తన దుర్మార్గపు ఆలోచనలను మానుకోలేదని, సొంత కుటుంబ సభ్యులపైనే విషప్రచారం మిగతా 2లో

### అధికార పీఠంపై 25 ఏళ్లు... ప్రధాని మోదీకి

## సెల్యూట్ చేస్తున్నా

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత రాజకీయ చరిత్రలో ఒక కొత్త రికార్డు సృష్టించారు.
- దేశంలో సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాధినేతగా పనిచేసిన వ్యక్తిగా ఆయన నిలిచారు.
- 25 ఏళ్లుగా ఆయన అధికార పీఠంపై ఉన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం పనిచేసిన ఆయన, ఆ తర్వాత 2014 నుంచి భారతదేశ ప్రధానిగా అధికారంలో కొనసాగుతున్నారు.
- దీనిపై ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తనదైన శైలిలో స్పందించారు.
- ఈ చారిత్రక ఘనత సాధించిన ప్రధాని మోదీకి సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు.
- భారతదేశ చరిత్రలోనే సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాధినేతగా పనిచేసిన వ్యక్తిగా మీరు సరికొత్త జాతీయ రికార్డును నెలకొల్పిన ఈ చారిత్రక సందర్భంలో మీకు నా హృదయపూర్వక అభినందనలు.




ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత రాజకీయ చరిత్రలో ఒక కొత్త రికార్డు సృష్టించారు. దేశంలో సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాధినేతగా పనిచేసిన వ్యక్తిగా ఆయన నిలిచారు. 25 ఏళ్లుగా ఆయన అధికార పీఠంపై ఉన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం పనిచేసిన ఆయన, ఆ తర్వాత 2014 నుంచి భారతదేశ ప్రధానిగా అధికారంలో కొనసాగుతున్నారు. మిగతా 2లో

## ఇలాంటి వాళ్లు టీటీడీ ఛైర్మన్‌గా ఉండకూడదు: సీపీఐ నారాయణ



- టీటీడీ ఛైర్మన్ వ్యవహారంపై సీపీఐ నారాయణ హాట్ కామెంట్స్ చేశారు. పవిత్ర ఆలయాన్ని చంద్రబాబు శుద్ధి చేస్తాడని ఆశించామని.. ఛైర్మన్‌ను రాజీనామా చేయమని బాబు ఎందుకు చెప్పడం లేదంటూ నారాయణ ప్రశ్నించారు.
- ఇలాంటి వాళ్లు టీటీడీ ఛైర్మన్‌గా ఉండకూడదంటూ మండిపడ్డారు.

విజయవాడ: టీటీడీ ఛైర్మన్ వ్యవహారంపై సీపీఐ నారాయణ హాట్ కామెంట్స్ చేశారు. పవిత్ర ఆలయాన్ని మిగతా 2లో

అఖండ భూమి

సోమవారం 23- 03 - 2026

## గృహ గ్యాస్ సిలిండర్ల దుర్వినియోగంపై ఆగ్రహం మొల్లేరు సెంటర్‌లో అక్రమాలకు చెక్ వేయాలంటూ ప్రజల గళం



**గంగవరం, మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా గంగవరం మండలం మొల్లేరు శివరాంపట్నం వెళ్లే ప్రధాన రహదారిలోని మొల్లేరు సెంటర్‌లో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను వ్యాపార అవసరాలకు అక్రమంగా వినియోగిస్తున్న ఘటనలు వెలుగులోకి రావడం స్థానికంగా తీవ్ర ఆందోళనకు దారి తీసింది. ముఖ్యంగా కొన్ని చికెన్ దుకాణాల్లో గృహ వినియోగానికి మాత్రమే కేటాయించిన సిలిండర్లను నిరభ్యంతరంగా వాణిజ్య కార్యకలాపాలకు వినియోగించడం ప్రభుత్వ నిబంధనలకు బహిరంగ విరుద్ధంగా మారింది ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వాణిజ్య దుకాణాలు తప్పనిసరిగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్లనే వినియోగించాలి. అయినప్పటికీ కొందరు వ్యాపారులు లాభాపేక్షతో నిబంధనలను పట్టించుకోకుండా గృహ సిలిండర్లను వాడుతూ చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఈ అక్రమాల ప్రభావం సాధారణ ప్రజలపై పడుతోంది. గృహ వినియోగానికి అవసరమైన సిలిండర్లు సమయానికి అందక ఇబ్బందులు పడుతున్నామని గృహిణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరఫరా లోపాలు, ఆలస్యాలు పెరుగుతుండటంతో ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కళ్లెదుట జరుగుతున్న ఈ దుర్వినియోగంపై గట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమంగా గృహ సిలిండర్లను వినియోగిస్తున్న దుకాణాలపై వెంటనే తనిఖీలు నిర్వహించి, కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టంగా కోరుతున్నారు. ప్రజల అవసరాలను పక్కన పెట్టి లాభాల కోసం నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారులపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తే పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. గ్యాస్ సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించడం అధికారుల బాధ్యత అని గుర్తు చేస్తూ, వెంటనే చర్యలు తీసుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎండలో శ్రమిస్తున్నవారికి అండగా టి.డి.పి నాయకుడు బి.జయన్న,అడ్వకేట్ బాలయ్య ఆధ్వర్యంలో టోపీల పంపిణీ...!!




**నందికొట్కూరు మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో ఆదివారం సౌజన్య డోర్స్ అండ్ ఫర్నిచర్ షోరూం ప్రొప్రైటర్ జయన్న,అడ్వకేట్ బాలయ్య ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా సేవా కార్యక్రమం నిర్వహించారు.తీవ్ర ఎండలో తిరుగుతూ ప్రజలకు సేవ చేస్తున్న పాత్రికేయ మిత్రులు,హమాలీలను గుర్తించి వారికి ఉచితంగా టోపీలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా టి.డి.పి నాయకులు బి.జయన్న మాట్లాడుతూ,వేసవి వేడి కారణంగా బయట పనిచేసే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వారికి కొంత ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు.ఈ సందర్భంగా పాత్రికేయులు జయన్నకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం





**దోర్నాల మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** ఆదివారం మధ్యాహ్నము దోర్నాల పట్టణము నందు గల భారత్ పెట్రోల్ బంకు దగ్గర ఉన్న దోర్నాల టౌన్ క్రీస్తు సంఘం మందిరం నందు దోర్నాల టౌన్ అండ్ రూరల్ క్రీస్తు సంఘముల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మరియు దోర్నాల టౌన్ క్రీస్తు సంఘం సభ్యులు మార్కాపురం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన చాట్ల గంగయ్య ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ సువార్తికులు బేతం యోహాను మాట్లాడుతూ చాట్ల గంగయ్య తండ్రిగారైన కీర్తిశేషులు సువార్తికులు చాట్ల ఏలియా గత 35 సంవత్సరములు గా క్రీస్తు సంఘముల అభివృద్ధి కొరకు సువార్త పనిని జరిగించి వారు మరణించిన తర్వాత తన కుమారుడైన గంగయ్య గత 15 సంవత్సరములు గా దోర్నాల టౌన్ క్రీస్తు సంఘమునకు సువార్తికులు గా ఉంటూ దోర్నాల ప్రాంతంలో అలాగే అనేక ప్రాంతాలలో క్రీస్తు సంఘాల అభివృద్ధి కొరకు కృషి చేస్తుండగా ఆ యొక్క పనిని గుర్తించి జిల్లా అధ్యక్షుడు గా ఎన్నుకోవడం చాలా గొప్ప సంగతి అని చెప్తూ వారు ఇలాగే అనేక క్రీస్తు సంఘములకు, సువార్తికుల కు సత్య వాక్యం బోధించి వారికి ప్రోత్సకారముగా ఉండాలని అనేకమందిని ఆత్మీయంగా అభివృద్ధి పరుస్తూ మంచి కార్యక్రమములు జరిగించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ప్రకాష్ రావు, బుధాల సుబ్బయ్య, చాట్ల రాజు, చాట్ల విజయ్, పులుకూరి కోటేష్ , రామచంద్రపు బెనర్జీ బాబు, ఉప్పలపాటి తిమోతి సంఘస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం : ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి









**వేల్పనూరు మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** వేల్పనూరు పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఒక వరం అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. ఆదివారం వేల్పనూరు ఆయన స్వగృహం నందు వివిధ మండలాలకు చెందిన 63,మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 48 లక్షల విలువగల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా సహాయం కోరిన ప్రతి ఒక్కరికి సాయం మంజూరు అవుతుందని అన్నారు. గతంలోనూ రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ ను ప్రజలకు అందించామని.. ఇప్పుడు కూడా నెలలో రెండు పర్యాయాలు పేద ప్రజల వైద్య చికిత్సలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంలో లక్షలలో సహాయం అందిస్తున్నామన్నారు. అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు

## శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పథకానికి భక్తుల విరాళం



**శ్రీశైలం మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పథకానికి లక్ష్మయ్య, కర్నూలు వారు ఈ పథకానికి విరాళం రూ. 1,00,116/-లను అందజేశారు. ఈ మొత్తాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి సి.హెచ్. శ్రీనివాసరెడ్డికి అందజేశారు. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పథకానికి భక్తుల విరాళం



**శ్రీశైలం మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పథకానికి కె. వెంకటసుబ్బారెడ్డి, శ్రీకాళహస్తి వారు ఈ పథకానికి,విరాళం రూ. 1,00,116/-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. అయ్యన్నకు అందజేశారు. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# ఏళ్ల తరబడి ఆధునీకరణకు నోచుకోని సప్రేన్ వాగు...!!

వందలాది ఎకరాలు నీటి ముంపున కు గురై నష్టపోతున్న రైతన్నలు...!!

కన్నెత్తి చూడని నీటిపారుదల శాఖ అధికారులు...!!

ఆధునీకరణ గురించి పట్టించుకోని ప్రజాప్రతినిధులు,అధికారులు...!!

ఇప్పటికైనా స్పందించి సప్రైన్ వాగు ఆధునికరణ చేపట్టి రైతులను ఆదుకోవాలి...!!


**నందికొట్కూరు మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** ఏడాది కాలం కష్టించి పంటలు సాగు చేసుకున్న రైతన్నలకు ప్రతి ఏటా వర్షాకాలంలో వందలాది ఎకరాల్లో సాగుచేసిన పంటలు వర్షపు నీటి ముంపుకు గురవడంతో రైతన్నల ఆశలు నీరు కారుతున్నాయి.ఎన్నో ఏళ్లుగా ఆధునీకరణకు నోచుకోకపోవడంతో రైతుల ఆశలు అడియాశలు అవుతున్నాయి.రైతు సమస్యలు పట్టించుకోవడంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు విఫలమయ్యారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జూపాడు బంగ్లా మండల పరిధిలోని ఎస్ఎస్పి ఫారం లోని సప్రేన్ వాగును గత 30 ఏళ్లుగా ఆధునికరించకపోవడం తో రైతులు ప్రతి ఏటా సాగుచేసిన పంటలను వర్షాకాలంలో వాగు నుండి వర్షపు నీరు బయటికి వెళ్లే దారి లేక పంట పొలాలు మొత్తం నీటిముంపు నకు గురి అవుతుండడం పట్ల రైతులు ఆందోళన చెందుతున్నారు.ఈ సప్రైన్ వాగును ఆధునికరించకపోవడంతో వందలాది ఎకరాలు నీటిమొంపుకు గురై రైతన్నలు కంటతడి పెట్టుకోవడం తప్ప ఏమీ చేయలేకపోతున్నారు.సప్రైన్ వాగు పూడికతో పాటు ఏపుగా పెరిగిన చెట్లు,ముళ్లపదలు నీటిపారుదలకు అడ్డంకిగా మారాయి.వర్షాకాలంలో పొలాల నుండి వచ్చే వర్షపు నీరు అంతా సప్రేన్ వాగులోకి చేరి రైతుల పంట పొలాలు నీటిమొంపునకు గురవుతున్నాయి.ఈ కాలంలో పొలాలు నీటి ముంపు నకు గురవుతున్నాయి.ఈ కాలంలో సప్రైన్ వాగులో చేరిన వర్షపు నీరు ఎటు వెళ్లేందుకు దారి లేకపోవడంతో రైతుల పొలాలు నీటి ముంపునకు గురవుతున్నాయి.ఈ విషయంపై నీటిపారుదల శాఖ అధికారుల కు,ప్రజా ప్రతినిధులకు ఎన్నో పర్యాయాలు రైతులు విన్నవించుకున్నప్పటికీ పట్టించుకునే నాధుడు కరువయ్యారు.వచ్చేవర్షాకాలం ని దృష్టిలో ఉంచుకొని సప్రైన్ వాగు

### సప్రేన్ వాగు ఆధునీకరించి పంట పొలాలను కాపాడాలి..!!



భాస్కపురం గ్రామం రైతు బోయ.పుల్లన్న మాట్లాడుతూ ప్రతి ఏటా పంటలను సాగు చేసి వర్షాకాలంలో సప్రైన్ వాగు నీరంతా పొంగి పొర్లడంతో అప్పులతో సాగుచేసిన పంట అంతా మునిగిపోవడంతో ప్రతి ఏటా తాము నష్టపోవడం తప్పడం లేదు.30 ఏళ్లుగా ఇదే దుస్థితి ఎదుర్కొంటున్నామన్నారు.ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే నీటిపారుదల శాఖ అధికారులు సప్రైన్ వాగును ఆధునికరించి వర్షపు నీరు బయటకు సాఫీగా వెళ్లే విధంగా చర్యలను చేపట్టి తమను ఆదుకోవాలని భాస్కరపురం గ్రామానికి చెందిన బోయ.పుల్లన్న ఆవేదన వ్యక్తం చేశారు.

### రైతులను ఆదుకోవడంలో ప్రజాప్రతినిధులు విఫలం..!!



భాస్కరపురం రైతు గొల్ల.చిన్న కోటేశ్వరుడు మాట్లాడుతూప్రతి ఏటా సాగు చేసిన పంట పొలాలు సప్రెన్ వాగులో లోకి వచ్చే వర్షపు నీటితో పంట పొలాలు నీటి ముంపుకు గురవుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని రైతు గొల్ల.చిన్న కోటేశ్వరుడు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సప్రైన్ వాగులోముళ్లపదలు,పూడిక ఉండడంతో వర్షపు నీరు బయటకు వెళ్ళక తమ పంటలనుముంచుతున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు,ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రాతకోట,లక్ష్మాపురం,భాస్కరపురం రైతులను ఆదుకోవాలని మొర పెట్టారు.



ఆధునికరణ చేపట్టి రైతుల పంట పొలాలు నీటి ముంపుకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని నంద్యాల జిల్లా కలెక్టర్,నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్యకు,నీటిపారుదల శాఖ అధికారులకు రైతులు ముందుగానే మొరపెట్టుకుంటున్నారు.వేసవికాలంలో నైనా సప్రేన్ వాగు పూడికతీత అలాగే ముళ్లపొదలను తొలగించి వర్షపు నీరు సాఫీగా వెళ్లిపోయే విధంగా పనులు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## దోర్నాలలో పాస్టర్స్ ఇవాంజెలిస్ట్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం

చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే తాటిపర్తి

**దోర్నాల మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** దోర్నాల మండల పాస్టర్స్ మరియు ఇవాంజెలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ను ప్రారంభించిన ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు మరియు వై.ఎస్.ఆర్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ దోర్నాల మండల పాస్టర్స్ మరియు ఇవాంజెలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద దోర్నాలలోని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహ ఆవరణములో ఏర్పాటుచేసిన చలివేంద్రమును ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు మరియు వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరవనీయులు శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ గారు వైయస్సార్ విగ్రహమునకు పూలమాలవేసి అనంతరం పాస్టర్స్ యూనియన్ ఏర్పాటు చేసిన చలివేంద్రమును ప్రారంభించడం జరిగింది.ఈ వేసవికాలంలో ఎండలు చాలా తీవ్రంగా ఉన్న పరిస్థితులలో పాస్టర్స్ యొక్క మంచి ఆలోచన ద్వారా చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని పాస్టర్స్ సేవా మార్గాన్ని ఎన్నుకొని మరియు సామాజిక కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలియజేసి దోర్నాల మండల పాస్టర్స్ యూనియన్ సభ్యులందరికీ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోర్నాల వైసిపి






మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి , దోర్నాల మండల ఎంపీపీ గుమ్మా పద్మజ ఎల్లేష్ , దోర్నాల మండల జడ్పిటిసి శ్రీమతి లతాచంద్రకాంత్ నాయక్ , ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి సింగా ప్రసాద్ ,పాస్టర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు రెవరెండ్ సింగా యేసుదానం, వైస్ ప్రెసిడెంట్ చాట్ల ఇర్మియా,జనరల్ సెక్రెటరీ పాస్టర్ మేడిపల్లి అశోక్ కుమార్, జాయింట్ సెక్రెటరీ బిరిగల జాన్ ప్రసాద్ రావు, ట్రెజరర్ రెవరెండ్ యలకపాటి రంజిత్ రాజ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ రెవరెండ్ దుండి డేవిడ్ రాజ్, సింగా సురేష్ బాబు, చాట్ల రాజు, గౌరవ సలహాదారులు రెవరెండ్ కాసిమల్ల రూబెన్, రెవరెండ్ పూర్ణకంటి జేమ్స్, రెవరెండ్ యలకపాటి ప్రేమన్న , ఎర్రగొండపాలెం నియోజకవర్గ జనరల్ సెక్రటరీ చాట్ల గంగయ్య, సెంట్రల్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ సింగా రాజేష్ , గోన లివింగ్ స్టోన్ , కోడి శ్రీను,వైసిపి మండల నాయకులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. పాస్టర్స్ యూనియన్ ప్రెసిడెంట్ బుట్టి పాల్ స్పర్జన్ మాట్లాడుతూ మార్చి ,ఏప్రిల్, మే మాసాలలో ఎండ తీవ్రత చాలా ఎక్కువగా ఉండటం వలన ప్రజల దాహార్తి తీర్చుటకు పాస్టర్స్ యూనియన్ లోని కమిటీ పెద్దలు మరియు సభ్యులతో మాట్లాడి నాయకుల సమక్షంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. చలివేంద్రం ప్రారంభోత్సవ అనంతరం పాస్టర్స్ యూనియన్ కమిటీ పెద్దలు గౌరవ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ గారిని , వైసిపి మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి ని సన్మానించడం జరిగింది.

## పేదరోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసా...!!

నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖరరెడ్డి..!!

**నందికొట్కూరు మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసా ఇస్తుందని టీ.డీ.పీ సీనియర్ నాయకులు,నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖరరెడ్డి అన్నారు.ఆదివారం నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి సిఫారసుల మేరకు మంజూరు అయిన సీ.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి కార్యాలయంలో నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా అందజేశారు.పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లుకు చెందిన కాసుల.రష్మికి రూ.355996 లు,నందికొట్కూరు నియోజకవర్గం పగిద్యాల మండలం పాత ముచ్చుమర్రికి చెందిన కర్నె.పార్వతికి రూ.224656లు,నంద్యాల నియోజకవర్గం రైతు నగరం కు చెందిన ముర్వా.అమరసింహారెడ్డికి రూ.237212లు,గోస్పాడు మండలం కానాలపల్లెకు చెందిన వై.రామిరెడ్డికి రూ. 125000లు,పాణ్యం నియోజకవర్గం గడివేముల మండలం కోరటమద్దికి చెందిన డి.నాగప్రతాప్ రెడ్డికి రూ,187723 లు,నందికొట్కూరు నియోజకవర్గం,మిడ్తూరు మండలం చింతలపల్లె కు చెందిన కె.ఎస్.ఉషారాణికి రూ.176291లు,ఆళ్లగడ్డ నియోజకవర్గం,సిరివెళ్ల మండలం కోటపాడుకు చెందిన జి.లీలావతికి రూ.162000లు, పగిద్యాల మండలం లక్ష్మా పురంకు చెందిన పలుచనిక.నాగమ్మకు రూ.132250లు,గడివేముల మండలం పెసరవాయికి చెందిన కె.తులసిరామిరెడ్డికి రూ.111000 లు,నందికొట్కూరు పట్టణం మారుతీ నగర్ కు చెందిన కె.రక్షిత(మరణశీ)విజయ్ కుమార్ కు రూ.86773లు,గడివేముల మండలం బిలకలగూడూరుకు చెందిన బి పెద్ద.సంజీవ రెడ్డికి రూ.73814 లు,ఆళ్లగడ్డ నియోజకవర్గం సిరివెళ్ల మండలం,గుండంపాడు కు చెందిన వంకాయల.లక్ష్మీదేవికి రూ.56000 లు,బనగానపల్లె నియోజకవర్గం,కోవెలకుంట్ల మండలం,భీమునిపాడుకు చెందిన గంగాల.పద్మావతమ్మ కు రూ.44836 లు,పాణ్యం మండలం ఎస్.కొత్తురుకు చెందిన బుద్దగల్ల.కార్తిక్ కు రూ.37114 లు,శ్రీశైలం నియోజకవర్గం,వెలుగోడు మండలం,రేగడగూడూరుకు చెందిన పెరెడ్డి.వెంకటేశ్వరమ్మకు రూ.35000లు,శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం ముష్టపల్లికు చెందిన ఎం.ప్రవీణ్ కుమార్ కు రూ.53734 లు,ఆళ్లగడ్డ మండలం సింగం దిన్నేకు చెందిన సుభాన్ (బాలిక)దూదేకుల అయేషాకు రూ.37793 లు,డోన్ నియోజకవర్గం బేతంచెర్లకు చెందిన ఎన్.సరస్వతికి రూ.45270 లు,గోస్పాడు మండలంయాల్లూరుకు చెందిన జి.ఎర్రమళమ్మకు రూ 26084లు పాములపాడు మండలం వాణాలకు చెందిన సందేపోగు.జోష్ణకు రూ.75300లు,పాములపాడు మండలం ఎర్రగూడూరు కు చెందిన



చెల్లె.లక్ష్మీదేవి కి రూ.37551లు,నంద్యాలకు చెందిన బచ్చు.రామ రత్నమ్మకు రూ.105618 లు,ఇలా మొత్తం 22 మంది బాధితులకు రూ.మొత్తం -24,27,015 లక్షల చెక్కులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖరరెడ్డి పంపిణీ చేశారు.సీ.ఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించిన నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరికి,ముఖ్యమంత్రి సహాయ నిధి నిధులు వెంటనే విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడుకు భాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## మాచవరం సిపిఎం కార్యదర్శి మృతి నివాళులర్పించిన జిల్లా సిపిఎం నాయకులు



**మాచవరం మార్చి 22 ( అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం సిపిఎం కార్యదర్శి ఎలిశెట్టి బ్రహ్మనాయుడు అనారోగ్య కారణాలతో ఆదివారం మృతి చెందాడు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతూ చికిత్స పొందుతున్నారు. బ్రహ్మనాయుడు భౌతిక గాయాన్ని పలనాడు జిల్లా సిపిఎం కార్యదర్శి గోపాల్ రావు సందర్శించి కమ్యూనిస్టు పార్టీ జెండా కప్పి అనంతరం పూలమాలవేసి నివాళు లర్పించారు జోహార్ బ్రహ్మనాయుడు కమ్యూనిస్టు పార్టీ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు అనంతరం గోపాల్ రావు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై బ్రాహ్మ నాయుడు అలుపెరగని పోరాటం చేశాడని హోటల్ వ్యాపారం నడుపుతూ పార్టీకి ఎనలేని సేవలు కూడా చేశారన్నారు.అటువంటి సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకుల్ని కోల్పోవడం చాలా బాధాకరమని గోపాల్ రావు అన్నారు పార్టీ పరంగా వారి కుటుంబాన్ని ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. భౌతిక కాయానికి నివాళు లర్పించిన వారిలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల లక్ష్మీ ప్రసాద్ పిడుగురాళ్ల మండల పార్టీ కార్యదర్శి తెలగపల్లి శ్రీనివాసరావు గోపిశెట్టి సత్యనారాయణ షేక్ మస్తాన్వలి రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు

## కమర్షియల్ సిలిండర్ల సరఫరాపై కేంద్రం కీలక నిర్ణయం..!

కమర్షియల్ సిలిండర్ల సరఫరాను 20 శాతం పెంచిన కేంద్ర ప్రభుత్వం.

అన్ని రాష్ట్రాలకు లేఖ రాసిన కేంద్రం.




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** వలస కూలీలకు ఉచితంగా 5 కిలోల సిలిండర్లు.. ఎల్లుండి నుంచి సిలిండర్లు పంపిస్తామని లేఖలో పేర్కొన్న కేంద్ర ప్రభుత్వం. రెస్టారెంట్లు, దాబాలు, హోటల్స్‌కు గ్యాస్ కొరత లేకుండా చూడాలన్న కేంద్రం.

# వందేమాతరం 150 ఏళ్లు.. గండీడ్ మండలంలో దేశభక్తి జ్వాలలు

**జానంపల్లి నుంచి నంచర్ల గేటు వరకు 15 కి.మీ మహా పాదయాత్ర**

**త్రివర్ణ పతాకాలతో నినాదాల మోత.. యువతలో ఉత్సాహపు వెల్లువ**



**గండీడ్, మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** వందేమాతరం గేయం రచనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గండీడ్ మండలంలో దేశభక్తి ఉప్పొంగింది. జానంపల్లి గ్రామం నుంచి నంచర్ల గేటు వరకు సుమారు 15 కిలోమీటర్ల మేర ఆదివారం భారీ పాదయాత్ర నిర్వహించి జాతీయ స్ఫూర్తిని చాటారు. విద్యార్థులు, యువకులు, మహిళలు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జానంపల్లిలో ప్రారంభమైన పాదయాత్ర మార్గమధ్యంలోని పలు గ్రామాల గుండా నినాదాల మధ్య ఘనంగా సాగింది. చేతుల్లో మువ్వన్నెల త్రివర్ణ పతాకాలు ఎగురవేస్తూ “వందేమాతరం”, “భారత్ మాతాకీ జై” అంటూ దేశభక్తి నినాదాలతో మార్మోగించారు. దేశ గౌరవం, ప్రతిష్ఠ, సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రతిబింబించేలా ర్యాలీ నిర్వహించారు. జాతి ఐక్యత, సమగ్రతకు ప్రతీకగా నిలిచిన ఈ పాదయాత్రలో చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ ఒకే తాటిపై నిలిచి పాల్గొనడం విశేషంగా నిలిచింది. యువతలో దేశభక్తి భావాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. పాదయాత్ర మార్గమధ్యంలో గ్రామస్తులు పాల్గొన్న వారికి తాగునీరు, అల్పాహారం అందిస్తూ అభినందనలు తెలిపారు. కొంతమంది దేశభక్తి గేయాలు ఆలపించగా, మరికొందరు స్వాతంత్ర్య సమరయోధుల జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వందేమాతరం గేయం భారత స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణగా నిలిచిందని, దేశ ఐక్యతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయుల ఆశయాలను కొనసాగించాలని యువతకు పిలుపునిచ్చారు. నంచర్ల గేటు వద్ద పాదయాత్ర ముగిసిన అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు. గండీడ్ మండలంలో ఈ కార్యక్రమం దేశభక్తి వాతావరణాన్ని నెలకొల్పగా, యువతలో జాతీయ చైతన్యాన్ని మరింతగా రగిలించిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# గొల్లగడ్డలో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

**కొత్త కాలనీలో రాకపోకలకు ఊరట -- గ్రామాభివృద్ధిపై దృష్టి**

**గండీడ్, మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** గండీడ్ మండల పరిధిలోని జానంపల్లి గ్రామపంచాయతీకి చెందిన గొల్లగడ్డ గ్రామంలో అభివృద్ధి పనులు వేగం అందుకున్నాయి. గ్రామంలోని కొత్త కాలనీలో కప్లాపూర్‌కు వెళ్లే ప్రధాన రహదారి నుంచి ఉప్పరి చంద్రశేఖర్ ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించారు. దీర్ఘకాలంగా దుమ్ము, బురదతో ఇబ్బందులు పడుతున్న స్థానికులకు ఈ రోడ్డు నిర్మాణం పెద్ద ఊరటగా మారనుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాయకులు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి అత్యవసరమని పేర్కొన్నారు. సీసీ రోడ్లు నిర్మించడం ద్వారా రాకపోకలు సులభమవడంతో పాటు విద్యార్థులు, వృద్ధులు, మహిళలకు సౌకర్యం కలుగుతుందని తెలిపారు. గ్రామాల సమగ్రాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. గ్రామస్తులు ఈ కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేస్తూ, సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం లభిస్తోందని అన్నారు. వర్షాకాలంలో బురదతో, ఎండాకాలంలో దుమ్ముతో ఇబ్బందులు పడేవాళ్లమని, ఇప్పుడు సీసీ రోడ్డు రావడంతో ప్రయాణం సౌకర్యవంతంగా మారుతుందని పేర్కొన్నారు. పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏపీ జితేందర్ రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆర్ భగవంతు రెడ్డి, మండల లీగల్ సెల్ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ జి పుల్లారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మాజీ ఎంపిటిసి ఎం ఆశన్న, జి లక్ష్మారెడ్డి, కొమిరెడ్డిపల్లి టైగర్ రవీందర్ మాజీ ఎంపిటిసి పి. బాలవర్ధన్ రెడ్డి, వి. శేఖర్ రెడ్డి, జి శ్రీనివాస్ రెడ్డి, గండీడ్ ఉపసర్పంచ్ జి చెన్నప్ప, కప్లాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే అనంతయ్య, ఏ మొగులయ్య, రామకృష్ణ, పెంటయ్య, శ్రీనివాసులు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# అనాథలకు అండగా విద్యా దీపం... పీడితుల భవిష్యత్తుకు ప్రగతి ట్రస్ట్ బాటలు

**సేవా దృక్పథం కలిగిన సంస్థలను ప్రోత్సహించాలి: అర్థ సుధాకర్ రెడ్డి**

**వికారాబాద్, మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** సమాజంలో వెనుకబడిన వర్గాలకు విద్యా అవకాశాల ు అందించడం ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమని వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. అనాథలు, నిరుపేద విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. వికారాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ఉన్న యూనిక్ హై స్కూల్‌లో టీఎస్ యూటీఎఫ్ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రగతి ప్రోగ్రెసివ్ ట్రస్ట్ (ప్రా) ప్రవేశ పరీక్ష పేపర్ విడుదల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అర్థ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రముఖ విద్యావేత్త చుక్క రామయ్య మార్గదర్శకత్వంలో ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అనాథలు, పేద విద్యార్థులకు ఆశాకిరణంగా నిలుస్తున్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన పేద విద్యార్థులను గుర్తించి, వారికి నాణ్యమైన విద్యను అందించడంలో ట్రస్ట్ చేస్తున్న కృషి విశేషమని కొనియాడారు. ఈ తరహా కార్యక్రమాలు సమాజంలో విద్యా అసమానతలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. నేటి సమాజంలో వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యత పెరుగుతున్న సమయంలో, సమాజ హితం కోసం కృషి చేస్తున్న సంస్థలు ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. సేవాభావంతో ముందుకు వచ్చే సంస్థలకు ప్రభుత్వం, ప్రజలు సహకారం అందించాల్సిన అవసరం ఉందని సూచించారు.విద్య అనేది పేదరికాన్ని అధిగమించే శక్తివంతమైన ఆయుధమని, అలాంటి అవకాశాలను అందించడం ద్వారా సమాజంలో శాశ్వత మార్పు తీసుకురావచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించి, ఇలాంటి సేవా కార్యక్రమాలకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యా రంగానికి చెందిన ప్రముఖులు, ట్రస్ట్ సభ్యులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు వెంకట రత్నం తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.



# మూడు రోజులపాటు మహబూబ్‌నగర్‌లో ఉచిత వైద్య శిబిరం

**స్పీచ్, వినికిడి, నేర్చుకునే సమస్యలపై నిపుణుల సేవలు**

**మహబూబ్‌నగర్, మార్చి 20. అఖండ భూమి న్యూస్ :** నేటి వేగవంతమైన జీవనశైలిలో పిల్లలు, యువతలో పెరుగుతున్న మాట్లాడే లోపాలు, వినికిడి సమస్యలు, నేర్చుకునే లోపాల నివారణకు ప్రత్యేక వైద్య సేవలు అందించేందుకు నగరంలో మూడు రోజులపాటు భారీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ప్రముఖ క్యూర్ అండ్ కేర్ రిహాబిలిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ శిబిరం జరగనుండగా, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని లాభపడాలని నిర్వాహకులు కోరుతున్నారు. డాక్టర్ లక్ష్మీ ప్రియాంక తెలిపిన వివరాల ప్రకారం, ఈనెల 23, 24, 25 తేదీల్లో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ రోడ్డులో, రవి చిల్డ్రన్ హాస్పిటల్ సమీపంలో ఉన్న క్యూర్ అండ్ కేర్ సెంటర్‌లో ఈ ప్రత్యేక క్యాంప్ నిర్వహించబడుతుంది. ఈ శిబిరంలో ముఖ్యంగా స్పీచ్ అండ్ లాంగ్వేజ్ థెరపీ ఆడియో థెరపీ (వినికిడి పరీక్షలు) ఆక్యుపేషన్ థెరపీ ఎడ్యుకేషనల్ సపోర్ట్ రెమిడియేషన్ థెరపీ వాయిస్ థెరపీవంటి విభాగాల్లో నిపుణులచే పూర్తిగా ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తగిన చికిత్స అందించనున్నారు. చిన్నారుల్లో మాట ఆలస్యంగా రావడం, స్పష్టంగా మాట్లాడలేకపోవడం, వినికిడి లోపాలు, చదువులో వెనుకబడటం, ప్రవర్తనా సమస్యలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి మార్గదర్శకత్వం ఇవ్వనున్నారు. ప్రస్తుతం ఈ తరహా సమస్యలు పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా అధికంగా కనిపిస్తున్న నేపథ్యంలో, ఈ శిబిరం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని వైద్యులు భావిస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లల ఆరోగ్య స్థితిపై స్పష్టత పొందాలని సూచించారు. శిబిరానికి ముందస్తు నమోదు అవసరం లేదని, నేరుగా వచ్చి సేవలు పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు. వివరాల కోసం ?? 70369 51483, 75697 22233 నంబర్లను సంప్రదించాలని కోరారు. ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని విస్తృతంగా వినియోగించుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.










# ఇందిరమ్మ బీమా పథకం ప్రజలందరికీ వరం...!

**చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ- అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్**

**చండూరు మున్సిపాలిటీ మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభ బడ్జెట్ సమావేశంలో శాసనసభ సాక్షిగా డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క 2026 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రాష్ట్రంలోని ప్రజలందరికీ ఇంటింటికి ఇందిరమ్మ ఐదు లక్షల రూపాయల భీమా సౌకర్యాన్ని కల్పించడం పట్ల ప్రజల్లో ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం అవుతుందని చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు..ఆదివారం ఆయన చండూరులో మాట్లాడుతూ ఇంతటి అద్భుతమైన బడ్జెట్ తన జీవిత కాలంలో ఎప్పుడూ చూడలేదని, పేద ప్రజల పక్షాన నిలవడం ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని, అందుకే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా అవసరాలను గుర్తించి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ ప్రజల మన్ననలు అందుకుంటుందని, అదేవిధంగా ఇంటింటికి ఇంది మ్మ ఐదు లక్షల బీమా సౌకర్యం ప్రతి ఒక్క కుటుంబానికి వర్తింపజే యడం తెలంగాణ రాష్ట్రం మినహా మరే రాష్ట్రంలో సాధ్యమయ్యే పని కాదని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు..జూన్ 2 నుండి ఇంటింటికి ఇందిరమ్మ ఐదు లక్షల బీమా సౌకర్యం ప్రారంభం అవుతుండడంతో కుటుంబంలో ఏ ఒక్కరు సహజ మరణం పొందిన ఆ కుటుంబానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయల ఇందిరమ్మ బీమా పథకం అసరాగా నిలిచి భీమా మొత్తాన్ని అందజేస్తుందని చెప్పారు..అదేవిధంగా ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహారం అందించడానికి బడ్జెట్లో నిధుల కేటా యింపు జరిగిందని, మూడు రోజులపాటు పాలు, మరో మూడు రోజుల పాటు రాగిజావను విద్యార్థులకు అందించి రక్తహీనత నుండి విద్యార్థులను ఆదుకుంటుందన్నారు..ఇప్పు టివరకు ప్రభుత్వ పాఠశా లలో చదువుకునే విద్యార్థ ఇకపై లకు మధ్యాహ్న భోజనం అందజేస్తుండగా ఇంటర్మీడియట్ విద్యార్థు లకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని వర్తింప చేయడానికి బడ్జెట్లో నిధుల కేటాయింపు జరిగిందని,రాష్ట్రంలోని మరో రెండు లక్షల మందికి కొత్తగా ఆసరా పెన్షన్లు అందించడానికి బడ్జెట్లో కేటాయింపులు జరపడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి అనంత చంద్రశేఖర్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..కార్య క్రమంలో అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి బడ్జెట్లో 50 వేల 717 కోట్లు కేటాయింపులు జరిపి ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వం పెంచుకున్న నమ్మకాన్ని స్పష్టం చేస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే పేద ప్రజలకు మేలు చేకూరుతుందని అభిప్రాయపడ్డారు..ద్వాక్రా మహిళా సంఘాలకు 2000 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందజేసి వారి జీవితాలలో వెలుగు నింపడానికి ప్రభుత్వం ముందడుగు వేయడం హర్షించదగ్గ విషయం అన్నారు..ఇది ప్రజల ప్రభుత్వం ప్రజల కోసం ఏర్పడిన ప్రభుత్వం ప్రజా పాలన నడుస్తుంది అని తెలిపారు..మన మునుగోడు అభివృద్ధి ప్రదాత పేదల పెన్నిధి మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నియోజక వర్గంలో ఏ ఆపద వచ్చిన నేను ఉన్నానంటూ ఆపన్న హస్తం అందిస్తూ ఆరోగ్య పరంగా కంటి వైద్య శిబిరాలు ఆరోగ్య సమస్యలు వస్తె ఆదుకుంటూ పేదలకు దేవుడైతున్నాడు,అదేవిధంగా మునుగోడు నియోజకవర్గంలో 2 మున్సిపాలిటిలు ఉంటే జనరల్ స్థానాల్లో బిసి లకు ఛైర్మెన్ పదవులు ఇచ్చి బిసి పక్షపాతిగా నిలిచిపోతున్నాడు ఏది ఏమైనప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో మునుగోడు ఒక ప్రత్యేక స్థానం సంపాదించింది అని తెలియజేశారు...



# ప్రపంచ రికార్డు సృష్టించిన అన్మిష్...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** విశాఖపట్నంకు చెందిన భూపతిరాజు అన్మిష్ వర్మ ప్రపంచంలోని ఏడు అగ్నిపర్వత శిఖరాలను అత్యంత వేగంగా అధిరోహించి గిన్నిస్ రికార్డు సృష్టించారు. గతంలోని 200 రోజుల రికార్డును కేవలం 92 రోజుల్లోనే అధిగమించారు. మైనస్ 60 డిగ్రీల చలి, ఆహార లేమి వంటి కఠిన సవాళ్లను ఎదుర్కొని రష్యా నుంచి అంటార్కిటికా వరకు సాగిన ఈ సాహసయాత్రను విజయవంతంగా పూర్తి చేసి ఈ ఘనత సాధించారు.

# ఏపీలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్.. 23వ తేదీన శంకుస్థాపన



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** ఏపీలోని అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద రూ. 1.35 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో ‘ఆర్సెలార్ మిట్టల్ - నిప్పాన్ స్టీల్’ ఉక్కు కర్మాగారానికి మార్చి 23న భూమిపూజ జరగనుంది. సీఎం నారా చంద్రబాబు, కేంద్ర మంత్రులు కుమారస్వామి, రామ్మోహన్ నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ ప్రాజెక్టు ద్వారా లక్ష మందికి ఉపాధి లభించనుంది. ఏడాదికి 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యంగా ఉత్తరాంధ్ర పారిశ్రామిక రూపురేఖలు మారనున్నాయి.

# ఎంపీ రఘువీర్ రెడ్డిని కలిసి,ఉగాది శుభాకాంక్షలు తెలిపిన : డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత...!





**నల్లగొండ జిల్లా మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డిని నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు (డిసిసి) పున్న కైలాష్ నేత ఆదివారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు..ఉగాది పండుగను పురస్కరించుకుని ఎంపీ నివాసంలో వారిని కలిసి, పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ సందర్భంగా జిల్లాలోని తాజా రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ పార్టీ బలోపేతం మరియు నియోజకవర్గ అభివృద్ధి పనులపై వారు కొద్దిసేపు చర్చించారు..ఉగాది పండుగ జిల్లా ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఎంపీ రఘువీర్ రెడ్డి నాయకత్వంలో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని పున్న కైలాష్ నేత ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో పున్న కైలాష్ నేతతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు..ఎంపీని కలిసిన వారిలో జిల్లా స్థాయి ప్రజాప్రతినిధులు కూడా ఉన్నారు..పండుగ వాతావరణంలో జరిగిన ఈ భేటీలో కార్యకర్తలు ఎంపీకి, డీసీసీ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఉత్సాహంగా గడిపారు.

# కుళాయిల వద్ద బిందెల బదులు సిలిండర్లు..!

**కొణిదెల గ్రామంలో గ్యాస్ కోసం ప్రజల అవస్థలు..!!**



**నందికొట్కూరు మార్చి 22 (అఖండ భూమి న్యూస్) :** నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం కొణిదెల గ్రామంలో గ్యాస్ కొరత తీవ్రంగా ప్రభావం చూపుతోంది.ఆదివారం కొణిదెల గ్రామంలో గ్యాస్ కోసం ప్రజలు పడికాపులు కాస్తూ కనిపించారు.సాధారణంగా నీటి కుళాయిల దగ్గర బిందెలు కనిపించాల్సిన చోట,గ్యాస్ సిలిండర్లు ఒకటి తర్వాత ఒకటి వరుసగా నిలబెట్టడం గ్రామంలో అరుదైన దృశ్యంగా మారింది.గ్యాస్ సిలిండర్లు ఇంటికి డెలివరీ కాకపోవడంతో గ్రామస్థులు ఊరు చివర ఉన్న మర్రిచెట్టు కింద సిలిండర్లు పెట్టుకుని తమ క్రమం కోసం వేచి చూస్తున్నారు.సుమారు పది రోజులుగా గ్యాస్ సరఫరా లేకపోవడంతో ఇళ్లలో వంటలు ఆగిపోయి మహిళలు,కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సందర్భంగా ఏ.పీ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బెస్త.రాజు మాట్లాడుతూ,ప్రభుత్వం గ్యాస్ కొరత లేదని చెబుతున్నప్పటికీ,వాస్తవ పరిస్థితి గ్రామాల్లో భిన్నంగా ఉందన్నారు.గ్యాస్ అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతుండగా,మరోవైపు బ్లాక్ మార్కెట్‌లో అమ్మకాలపై ఆరోపణలు రావడం బాధాకరమని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం,సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని గ్యాస్ సరఫరాను పునరుద్ధరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కొణిదెల గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న : ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి...!





**మునుగోడు మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** మునుగోడు నియోజకవర్గ పరిధిలోని మునుగోడు మండలం సోలిపురం గ్రామ సర్పంచ్ నకిరేకంటి మురళి గారి చిన్నారుల పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం ఆదివారం నాడు అత్యంత వైభవంగా జరిగింది..నల్లగొండ జిల్లా మునుగోడు పట్టణంలోని చండూరు రోడ్డులో గల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ వేడుకకు మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చిన్నారులకు పట్టు వస్త్రాలను అలంకరించి, వారిని నిండు మనస్సుతో ఆశీర్వదించారు..చిన్నారులు ఆయురారోగ్యాలతో, ఉన్నత విద్యావంతులుగా ఎదిగి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు..అనంతరం సర్పంచ్ నకిరేకంటి మురళి కుటుంబ సభ్యులను కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు..మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ శుభకార్యానికి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, బంధుమిత్రులు భారీ సంఖ్యలో తరలివచ్చారు..కార్యక్రమ ప్రాంగణంలో కోలాహలం నెలకొంది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు మురళి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..రి

# అమ్మ ఒడి సేవలకు పద్మశాలి ఉగాది పురస్కారం





**బెల్లంపల్లి మార్చి 21(అఖండ భూమి న్యూస్):** పద్మశాలి ఉగాది పురస్కారం 2026 సంవత్సరంకుగాను శనివారం కెబిఆర్ కన్వెన్షన్ ఎల్.బి నగర్ హైదరాబాదులో పద్మశాలి వి యాపార్ టెక్సటిల్ ఁ లైఫ్ స్టైల్ ఎక్సపోజ్, తెలంగాణ ప్రభుత్వం బాషా సాంస్కృతిక శాఖ,తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం, తెలంగాణ చేనేత ఐక్య వేదిక అద్వర్యంలో రాష్ట్రంలోని వివిధ రంగాలలో సేవలు అందించిన వారికి పద్మశాలి ఉగాది పురస్కారాలు అందించారు.అందులో భాగంగా బెల్లంపల్లి పట్టణానికి చెందిన అమ్మ ఒడి ఎన్ జీ ఓ అన్నదాత ప్రాజెక్ట్ బ్రాంచి మేనేజర్ హనుమాండ్ల మధుకర్ కు ముఖ్య అతిథులుగా విచ్చేసిన డా. బాబు మోహన్ సినిమా నటులు,మాజీ మంత్రివర్యులు,కోట్ల ఉదయ్ నాథ్ (ఇరస్ ఇండియన్ రైల్వే అకౌంట్స్ సర్వీస్)డీ వై సీ ఏ ఓ/జీ సౌత్ సెంట్రల్ రైల్వేస్ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్, ఫోగ్రామ్ డైరెక్టర్ ఇప్పలపల్లి రమేష్ ల చేతులమీదుగా హనుమాండ్ల మధుకర్ ఉగాది పురస్కారం అందుకోవడం జరిగింది..పురస్కారం అందుకున్న హనుమాండ్ల మధును పలువురు అభినందించారు.

# చింతామణి పల్లెలో ఇరువురి పిల్లలపైకుక్కల దాడి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం చింతమానేపల్లి గ్రామంలో ఆడుకుంటున్న ఇద్దరు చిన్నారులపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. పరిస్థితి విషమించడంతో వారిని హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం చింతమానేపల్లి గ్రామంలో ఆడుకుంటున్న ఇద్దరు చిన్నారులపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. పరిస్థితి విషమించడంతో వారిని హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. దోమకొండ మండలం చింతమానేపల్లి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఐదేళ్ల హర్షిని, 16 నెలల జాహ్నవి అనే ఇద్దరు చిన్నారులు గ్రామంలో ఆడుకుంటుండగా, అకస్మాత్తుగా దాడి చేసిన వీధి కుక్కలు వారిని కరిచాయి. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన చిన్నారులను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అయితే, వారి గాయాలు తీవ్రంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రికి తరలించాలని వైద్యులు సూచించారు. ఈ సంఘటనతో చింతమానేపల్లి గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. వీధి కుక్కల బెడద అధికమైందని, వాటి నివారణకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. చిన్నారులకు నిలోఫర్ ఆసుపత్రిలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

# రక్షా స్వచ్ఛంద సేవ సంస్థ అవ్వకు బువ్వ

-58 మంది పేద వృద్ధులకు-ఒక్కొక్కరికి ఐదు కిలోలు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, రక్ష స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి నెల నిరుపేద వృద్ధులకు "అవ్వకు బువ్వ"కార్యక్రమాన్ని నిర్వహించి ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున బియ్యాన్ని పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకుంటున్నారు. అవ్వకు బువ్వ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని జిరాయత్ నగర్ విద్య స్కూల్ ఆవరణలో కార్యక్రమాన్ని నిర్వహించి 58 మంది నిరుపేద వృద్ధిలకు ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. అనంతరం వ్యవస్థాపక సంస్థ అధ్యక్షుడు శ్రీనివాస్ ఖాన్దేశ్ మాట్లాడుతూ అవ్వకు బువ్వ కార్యక్రమం ద్వారా అది నిరుపేద అభివృద్ధిలో ఆకలి తీర్చడానికి తమ వంతు కృషి చేస్తున్నామని, రక్షా స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వేసవి కాలమును దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రతి సంవత్సరం ఇలాగే త్వరలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవార్, ఉపాధ్యక్షుడు జిందం నరహరి, ఎస్ జి శ్రీకాంత్, కోశాధికారి గోనే శ్రీధర్, కార్యనిర్వాహ కార్యదర్శిలు తులసి పట్వారి, ఖాందేష్ సత్యం, సభ్యులు ఖాందేష్ గంగాధర్, ప్రవీణ్, మక్కల సాయి కుమార్, బండారి నరేష్, ఖోడే శ్రీనివాస్, మహేష్, కళ్యాణ్, శ్రీను, రాజేష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత...!

మాజీ సర్పంచ్ కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సాయం అందజేత

తీగల మరియమ్మ మృతి పట్ల కాంగ్రెస్ నాయకులు కాసాల జనార్ధన్ రెడ్డి సంతాపం



**చండూరు మండలం మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు మండలం, గుంద్రపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ తీగల సుభాష్ మాతృమూర్తి తీగల మరియమ్మ అకాల మరణం పట్ల కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసాల జనార్ధన్ రెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు..మరియమ్మ మరణ వార్త తెలుసుకున్న జనార్ధన్ రెడ్డి, ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారిని ఓదార్చారు..ఈ సందర్భంగా ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు..అనంతరం తన వంతు సామాజిక బాధ్యతగా మృతురాలి కుటుంబ సభ్యులకు అంత్యక్రియల నిమిత్తం రూ. 10,000 నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు..ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు...

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల ఉత్సవం



**శ్రీశైలం మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణంకోసం దేవస్థానం స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తుంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా సర్కారి సేవగాజరిపించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# లింగంపేట నూకాలమ్మ జాతరలో ఎద్దులబళ్ళు పోటీలు జోష్

-గ్రామస్తుల ఉత్సాహం మధ్య విజేతలకు నగదు బహుమతులు అందజేత





**గొలుగొండ మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం లింగంపేటలో శ్రీశ్రీ నూకాలమ్మ తల్లి జాతర మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎద్దులబళ్ళు పోటీలు ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, రైతుల సహకారంతో జరిగిన ఈ పోటీల్లో సిద్ధి వినాయక (వల్లంపూడి) మొదటి స్థానం సాధించగా, చరికి దుర్గాప్రసాద్ (కేఎల్బీ పట్నం) రెండో స్థానం, మమ్మిన కనకరాజు (నరసయ్యపేట) మూడో స్థానం దక్కించుకున్నారు. మరిడి మాంబ (కొంద్రం), బండార్ కుమార్ (కేఎల్బీ పట్నం), రాపాటి లావణ్య (విజయరామరాజుపేట) తదుపరి స్థానాల్లో నిలిచారు. విజేతలకు రూ.15,000 నుంచి రూ.4,000 వరకు నగదు బహుమతులు అందజేశారు. ఈ పోటీలను తిలకించేందుకు చుట్టుపక్కల పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కే.వరలక్ష్మి, గ్రామ ప్రెసిడెంట్ సంతోష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ దేవి ప్రసాద్, డీలర్ స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటినా అభివృద్ధి శూన్యమే

దోమకొండ మండల బిఆర్ఎస్ నాయకులు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి;, మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటిన ఎలాంటి అభివృద్ధి జరగలేదని కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం టిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మేరకు ఆదివారం దోమకొండ మండల కేంద్రంలోదోమకొండ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మొన్న అసెంబ్లీలో ఇట్టి సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 26 నెలలు దాటినా రాష్ట్రంలో ఎక్కడా కూడా ఒక్క అభివృద్ధి పని జరగలేదని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటైనా నాటి నుండి గతంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ పైన విమర్శలు చేయడానికే ఈ ముఖ్యమంత్రి కి పనిగా మారిపోయిందని,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఎంత అభివృద్ధి చేశారో రాష్ట్ర ప్రజలందరికి తెలుసని అన్నారు. ముఖ్యమంత్రి గత ప్రభుత్వంలో ఉన్న సంక్షేమ పథకాలను కొనసాగించడం చేతగాక ముఖ్యమంత్రినని మర్చిపోయి నోటికి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత మూడో సారి అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందనిఅప్పుడు అధికార దాహంతో ఇచ్చిన హామీలలో ఆరు గ్యారంటీలతో పాటు 420 హామీలు ఏ ఒక్కటి కూడా బడ్జెట్లో లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కుంచాల శేఖర్,మాజీ సింగిల్ విండో చైర్మెన్ కొడిప్యాక తిరుపతి గౌడ్,సంగమేశ్వర్ గ్రామ సర్పంచ్ లోయపల్లి శ్రీనివాస్ రావు,ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, రెడ్డి,పార్టీ మండల యూత్ అధ్యక్షులు పాలకుర్తి శేఖర,కానుగంటి నాగరాజు,కడారి రమేష్,మురళి,,బీసు సతీష్,ఆశంశెట్టి పోశయ్య, మన్నె సాయిరెడ్డి,నేతుల శ్రీనివాస్ యాదవ్,బొమ్మెర గంగాధర్,కొండ శ్రీనివాస్,చెన్నుగారి నర్సింలు,కుందెన వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# టెన్ పర్సెంట్ స్థలాలపై మౌనమేలా

-టెన్ పర్సెంట్ స్థలాలు మున్సిపల్ కు సంబంధించినవి కావా..?

-కోట్ల రూపాయల స్థలాలు కబ్జా అవుతున్న పట్టించుకోరా..

-తమ సొంత ఆస్తులు కావని నిర్లక్ష్యమా..

-ప్రశ్నిస్తున్న బిజెపి- బిఆర్ఎస్ నాయకులు..






**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మున్సిపల్ అధికారులు టెన్ పర్సెంట్ స్థలాలకు గుర్తింపు బోర్డులు పెట్టకపోవడంతో కబ్జాలకు గురవుతున్నాయి. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కోట్ల రూపాయల ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయి. టెన్ పర్సెంట్ స్థలాలకు పూర్తిగా రక్షణ లేకుండా పోయిందని పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు. భూముల ధరలకు రెక్కలు రావడంతో అక్రమార్కులు టెన్ పర్సెంట్ స్థలాలపై కన్నేశారు. కబ్జాదారులు అక్రమ పత్రాలను సృష్టించుకుని లాయర్ల ద్వారా ఎగ్ బాల్ డిగ్రీ చేయించుకుని బడా నాయకులకు ఎంతో కొంత ముట్ట చెప్పి ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి ఎలాగోలా అక్రమ ఇంటి నెంబర్లు తీసుకొని రిజిస్ట్రేషన్లు చేయించుకొని ఇతరులకు అమ్మేసి సొమ్ము చేసుకుంటున్నారు. పిల్లల పార్కుకు లేదా కాలనీ అవసరాలకు మాత్రమే వాడుకోవలసిన టెన్ పర్సెంట్ స్థలాలు అన్యాక్రాంత మౌతున్నాయని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. టెన్ పర్సెంట్ స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయని అధికారులకు సమాచారం ఇచ్చిన, పత్రికల్లో వచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని,ఇదే అధికారుల సొంత ఆస్తి కబ్జా అయితే ఊరుకుంటారా అని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూటికి గతి లేని ఎవరైనా వ్యక్తి అక్రమంగా గుడిసె వేస్తే తొలగించే మున్సిపల్ అధికారులు కోట్ల రూపాయల భూములు కబ్జా అవుతున్న కళ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నిస్తున్నారు.

**టెన్ పర్సెంట్ కాదు పట్టాభూమి**

టెన్ పర్సెంట్ స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయని టౌన్ ప్లానింగ్ అధికారులకు ప్రశ్నిస్తే స్థలాలను అధికారులు పరిశీలించకుండానే టెన్ పర్సెంట్ స్థలం కాదు పట్టాభూమి యే నని, మేమే పర్మిషన్ ఇచ్చామని బల్ల గుద్ది చెప్పడం గమనార్హం. ప్రభుత్వ భూమి కబ్జా అవుతుందని ప్రజలు టౌన్ ప్లానింగ్ అధికారులకు సమాచారం ఇస్తే అధికారులు వచ్చి పరిశీలించి సర్వేనెంబర్ ను మున్సిపాలిటీలో ఉన్న రికార్డుల్లో పరిశీలిస్తే టెన్ పర్సెంట్ స్థలమా, పట్టా భూమి అని తెలుస్తుంది. కానీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఇవేమీ పరిశీలించకుండానే టెన్ పర్సెంట్ కాదు, పట్టా భూమి అని బల్ల గుద్ది చెబుతున్నారు. ఇలా చెప్పడంలో అంతర్యం ఏంటో తెలియదు. ఎప్పటికైనా జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి టెన్ పర్సెంట్ స్థలాలు ఎక్కడెక్కడ ఉన్నాయో సర్వే చేయించి, కబ్జాకు గురైన స్థలాలను స్వాధీనం చేసుకోవాలని బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్నసాంస్కృతిక కార్యక్రమాలు














**శ్రీశైలం మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా అభినయరుద్ర నాట్యాలయ, ఖమ్మం సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో ఓం నమశ్శివాయ, నమస్తే రుద్రరూపిణి, ఓం శివోహం, శివతాండవ స్తోత్రం శివోహం, అఖిలాండేశ్వరి తదితర గీతాలకు వైశాలి, ప్రజ్వల, ఆరాధ్య, గీతిక, ఆకాంక్ష, లక్ష్మి, ఉజ్వల తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# లింగంపేట శ్రీ నూకాలమ్మ తల్లిని దర్శించుకున్న జనసేన నేత దొరబాబు

ఘన స్వాగతం పలికిన జనసేన నాయకులు కార్యకర్తలు -- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నాయకులు





**గొలుగొండ మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలంలోని లింగంపేట గ్రామంలో వేంచేసియున్న శ్రీ నూకాలమ్మ తల్లిని జనసేన పార్టీ సీనియర్ నాయకులు అప్పన ఎన్ఎస్జీ దొరబాబు ఆదివారం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. గ్రామస్తులు మరియు ఆలయ కమిటీ సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, అమ్మవారి కటాక్షం ప్రతి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం తాను ఎప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నర్సీపట్నం జనసేన టౌన్ అధ్యక్షుడు అద్దేపల్లి గణేష్, టిడిపి మండల అధ్యక్షుడు మరిశా వెంకటరమణ, లింగంపేట జనసేన వైస్ ప్రెసిడెంట్ లంక సత్యనారాయణ తదితరులు అమ్మవారిని దర్శించుకుని పూజల్లో భాగస్వాములయ్యారు. అలాగే మాజీ సర్పంచ్ పరవాడ అప్పలనాయుడు, ఉత్సవ కమిటీ చైర్మన్ కొండలరావు, అనపర్తి నానాజీలు సహా పలువురు స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ పూజా కార్యక్రమాలతో లింగంపేట గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, భక్తులతో కిక్కిరిసిపోయింది.

# ఒకరోజు ఎండ ఒక రోజు వాన మిర్చి రైతులతో దోబూచులాడుతున్న వర్షం



**మాచవరం మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలో మిర్చి రైతులు కష్టాలు అంతా ఇంతా కాదు ఒకరోజు పూర్తిగా ఎండకాస్తూ సాయంత్రానికి మబ్బులు చేయడంతో మిర్చి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఆరుకాలం శ్రమించి పండించిన పంట వర్షానికి తడిస్తే ఎంతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు తడిచిన మిర్చికి సరైన గిట్టుబాటు ధర ఉండదని రైతులను ఆదుకోవాలని వారి కోరుకుంటున్నారు అలాగే ఎండ తీవ్రత ఎక్కువగా ఉందని కళ్ళల్లో మిర్చి పంటలు ఆరబెడుతుంటే ఏ సమయంలో మబ్బులు పట్టి వర్షం పడి మిర్చి పంట తడిసిపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఈ సంవత్సరం మిర్చి మొదటిలో ఎక్కువ ధరలు పలికిన రాను రాను మిర్చి ధర పడిపోతుంది దీనికి తోడు వర్షానికి గనక ఈ మిర్చి పంట తరిస్తే తెల్ల కాయలు వచ్చి ఇంకా రేట్లు తగ్గుతాయని తమకు నష్టమే మిగులుతుందని రైతులు దిగాలు పడుతున్నారు ఇప్పటికే ఆయా గ్రామాల్లో మిర్చి పంటలను కాపాడుకునేందుకు వరద పట్టలు వాడుతున్నారు అలాగే కల్లాల వద్ద రాత్రి వేళల్లో మిర్చికి కాపలా కూడా ఉంటున్నారు

# రామచంద్రపురంలో జనసేన నేతల పర్యటన

- గ్రామ సమస్యలపై ప్రజలతో చర్చలు -- పరిష్కారానికి సూర్యచంద్ర హామీ





**గొలుగొండ మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలంలోని రామచంద్రపురం గ్రామంలో జనసేన పార్టీ నాయకులు సందడి చేశారు. గ్రామస్తుల ప్రత్యేక ఆహ్వానం మేరకు నర్సీపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ రాజాన వీర సూర్యచంద్ర గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు మరియు ఇతర నాయకులకు ఘన స్వాగతం పలికారు. గ్రామ పర్యటనలో భాగంగా వీర సూర్యచంద్ర స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి పలు కీలక అంశాలపై చర్చించారు. గ్రామస్తులు తమ ఎదుర్కొంటున్న సమస్యలను నాయకులకు వివరించగా, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలపై పోరాడటమే జనసేన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల అధ్యక్షులు గండం దొరబాబు, నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సల్లదుల ప్రసాద్ బాబు దేవి, గ్రామ పార్టీ అధ్యక్షులు అబ్బానాయుడు, మరస స్వామి నాయుడు, సాయి శ్యాము తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు, జనసైనికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# అసెంబ్లీ టికెట్ కోసం సీఎంతో ఇంటర్వ్యూ



మార్చి 22 (అఖండ భూమి న్యూస్): ఔను!. నిజమే.. అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ కావాలంటే ముందుగా ఇంటర్వ్యూకు హాజరుకావాలి. ఈ ఇంటర్వ్యూలో పాల్గొనాలంటే.. ఎంట్రన్స్ ఫీజును చెల్లించాలి. ఈ ఫీజు నాన్ రిఫండబుల్. ఒక వేళ ఇంటర్వ్యూలో విఫలమై.. సీటు రాకపోతే దీనిని యాగీ చేయడానికి, న్యాయపరమైన పోరాటం చేయడానికి కూడా వీల్లేదు. అంతేకాదు.. ఇంటర్వ్యూకు వచ్చేవారు.. తమ సొంత ఖర్చులతో రావాలి.. సొంత బస ఏర్పాటు చేసుకోవాలి. ఎన్ని రోజులైనా వేచి ఉండాలి. ఇంటర్వ్యూ అయ్యాక.. సెలక్ట్ అయితే.. అభ్యర్థికి కాల్ లెటర్ పంపిస్తారు.

**ఇదంతా చిత్రంగా ఉంది కదా!.**

కానీ.. పక్కా నిజం!!. తమిళనాడు అధికార పార్టీ డీఎంకే అనుసరిస్తున్న విధానం ఇదే. ప్రస్తుతం 240 స్థానాలు ఉన్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ వచ్చే నెల 23న జరగనుంది. సిట్టింగులు సహా.. ఒకే నియోజకవర్గం నుంచి అనేక మంది నాయకులు పోటీకి ఎగబడుతున్నారు. దీనికితోడు పార్టీలతో సంబంధం లేని యువత, విద్యావంతులు కూడా డీఎంకే తరఫున పోటీ చేయాలని తలపోస్తున్నారు. దీనిని గమనించిన డీఎంకే అధినేత, సీఎం స్టాలిన్ ఇంటర్వ్యూ నిబంధనను అమలు చేస్తున్నారు. సీటు కావాలనుకునే సిట్టింగులు.. సహా ఇతర అభ్యర్థులు ఎంత మందైనా.. ఇంటర్వ్యూకు హాజరు కావొచ్చు. దీనికి ముందు పార్టీకి రుసుము చెల్లించి.. దరఖాస్తు కొనుగోలు చేయాలి. ఇదే ఎంట్రన్స్ ఫీజు. ఈ ఫీజును జనరల్ నియోజకవర్గాలకు ఒక్కొక్క అభ్యర్థికీ 25000 రూపాయలు, ఎస్సీ, ఎస్టీ రిజర్వ్‌డ్ నియోజకవర్గాలకు 15000 చొప్పున నిర్ణయించారు. ఇది చెల్లించి.. ఆన్‌లైన్‌లోనే దరఖాస్తును పొందవచ్చు. దీనిలో వివరాలు నింపిన తర్వాత.. ఒక డేట్ ఇస్తారు. ఆ డేట్‌లో వచ్చి.. నేరుగా సీఎం స్టాలిన్(ఈ సమయంలో పార్టీ అధినేత) ముందు కూర్చోవచ్చు. సదరు అభ్యర్థులను స్టాలిన్, పలు పార్టీ సీనియర్ నేతలు ఇంటర్వ్యూ చేస్తారు. అభ్యర్థి సామాజిక వర్గం, రాజకీయాలపై ఉత్సాహం, ప్రజలకు సేవ చేయాలన్న ఆలోచన.. సహా.. ఆర్థిక పరిస్థితిని, కుటుంబ నేపథ్యాన్ని కూడా తెలుసుకుంటారు. అభిరుచులు కూడా తెలుసుకుంటారు. దీంతో ఇంటర్వ్యూ అయిపోతుంది. గరిష్టంగా ఒక్కొక్క అభ్యర్థికి 5 నిమిషాల చొప్పున కేటాయించి ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నారు. ఇలా.. ఇప్పటి వరకు ఈ వారం పది రోజుల్లో వేల మంది వచ్చారంటే ఆశ్చర్యం వేస్తుంది. కానీ.. నిజం.!. ఈ దరఖాస్తుల ద్వారా కోట్ల రూపాయలు పార్టీకి సమకూరుతున్నాయి.

**ఎందుకిలా?**

దీనిపై డీఎంకే వివరణ ఇచ్చింది. మంచి నాయకులను ఎంపిక చేయాలన్నది స్టాలిన్ లక్ష్యమని పేర్కొంది. అదేవిధంగా అందరికీ అవకాశం కల్పించాలన్నది కూడా ఆయన అభిమతంగా తెలిపింది. గతంలో కరుణానిధి ఇలానే ఇంటర్వ్యూలు చేసేవారని.. ఇప్పుడు కొనసాగిస్తున్నారని పేర్కొంది. అయితే.. ఎంట్రన్స్ ఫీజుల పేరుతో డబ్బులు ఎందుకు వసూలు చేస్తున్నారంటే.. ఆర్థికంగా కొంత వరకైనా బలంగా ఉన్నవారిని ఎంపిక చేయడానికి ఇది తొలి మెట్టని చెబుతున్నారు. ఇక్కడే చాలా మంది ఫిల్టర్ అవుతారని పేర్కొన్నారు. కాగా.. దీనిపై విమర్శలతో పాటు ప్రశంసలు కూడా వస్తున్నాయి.

## ఒమ్మంగిలో 2000-01 పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

25 సం.ల తరువాత కలిసికోవడంతో అవధులు లేని ఆనందం

పాల్గొన్న 40 మంది పూర్వ విద్యార్థులు

విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ఘన సన్మానం



**ప్రత్తిపాడు,మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** 25 సంవత్సరాల కిందట చదువుకొని వివిధ ప్రాంతాలలో ఉంటున్నవారు,ఒకచోట చేరి తమ జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్న తరుణంలో పూర్వ విద్యార్థులుగా గురువులను కలవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని పూర్వ విద్యార్థులు,గురువులు పేర్కొన్నారు.ప్రత్తిపాడు మండలంలోని ఒమ్మంగి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2000-2001 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ మా వద్ద విద్యను అభ్యసించి వివిధ హోదాలలో, వ్యాపార సంస్థలలో ఉంటూ ఒక అమూల్యమైన రోజుగా ఈ అపూర్వ విద్యార్థుల కలయిక సమ్మేళనం అనేది మా జీవితంలో మరిచిపోని రోజు అని వారు తెలిపారు.అనంతరం పాత రోజుల్లో విద్యార్థులతో ఉన్న తీరును వారు గుర్తు తెచ్చుకొని,తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.తదుపరి పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము నేర్చుకున్న ఈ పాఠశాల మాకు ఒక మంచి మార్గదర్శకం అయిందని,మా గురువులు యొక్క విద్య ద్వారా,ఆశీస్సుల ద్వారా మా జీవితాన్ని సుఖవంతంగా ఉండేటట్లు జరగడం మా పూర్వజన్మ సుకృతమని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఆ కాలంలో గురువుల వద్ద విద్యార్థులు చేసిన తీపి గుర్తులను వారు గుర్తు తెచ్చుకొని తమ ఆనందాన్ని వేదిక ద్వారా అందరికీ అందించిన వైనం విశేషంగా ఆకట్టుకుంది అని తెలిపారు.అంతేకాకుండా పాఠశాల ఔన్నత్యాన్ని,పూర్వ విద్యార్థులుగా మమ్ములను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన పాఠశాలకు,ఉపాధ్యాయులకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని వారు తెలిపారు.భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధిలో తాము కూడా భాగస్వాములు అవుతామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది విద్యార్థులకు పైగా పూర్వ విద్యార్థులతో పాటు అప్పటి ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు శివప్రసాద్, పెద్దబ్బాయి,సూర్యారావు,భాష్యం, తేజోమూర్తుల సత్యనారాయణ,అన్నపూర్ణ,శైలజ,విద్యార్థులు గోపు గంగారావు,రామకుర్తి వెంకట్రావు,మొండి లోవప్రసాద్,కొప్పన నందీశ్వరావు (నాని) పెద్దిరెడ్డి దొరబాబు,గాది రామాంజనేయులు,పెద్దిరెడ్డి నాగేశ్వరరావు,పసుమర్తి సర్వారావు తదితరులు పాల్గొన్నారు.

## సమాజహితమే సాహిత్యం లక్ష్యం,భాషా సంస్కృతుల పరిరక్షణకు బాలమందిరం కృషి అభినందనీయం



**ఆలమూరు,మార్చి 22(అఖండ భూమి న్యూస్):** సాహిత్యం లక్ష్యం సమాజహితమేనని, వైఖానసులు ఎప్పుడూ భగవంతుని సన్నిధిలో ఉంటూ నిత్యం లోకాసమస్తాసుఖినోభవంతు అని ప్రజలందరి హితం కాంక్షిస్తారని ఆలమూరు వైఖానస సంఘం గౌరవాధ్యక్షులు అంగర సత్యనారాయణాచార్యులు అన్నారు. ఆదివారం బాలమందిరం, ఆలమూరు వైఖానస సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత జనార్ధనస్వామివారి ఆలయంలో శ్రీపరాభవ నామసంవత్సర ఉగాది ఉత్సవాలు నిర్వహించారు. ముందుగా అంగర సత్యనారాయణాచార్యులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ప్రముఖ రచయిత కృష్ణశ్రీ స్వాగతోపన్యాసం చేసి, వైఖానస సంఘం నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి సభకు వివరించారు. సభాధ్యక్షులుగా ప్రముఖ విద్యావేత్త డా.వింజరపు జనార్ధనం వ్యవహరించారు. పెద్దింటి శేషాద్రి దీక్షితులు నలుగురు మహర్షులు భృగువు, అత్రి,కశ్యపుడు,మరీచి రచించిన వైఖానస గ్రంథాల గురించి వివరించారు. సభాధ్యక్షులు వింజరపు జనార్ధనం మనోవైజ్ఞానిక అంశాలపై సభికులకు అవగాహన కల్పించారు. తరువాత అవధానుల మణిబాబు కథా కార్యశాల నిర్వహించారు. కథకులకు సామాజిక బాధ్యత, అంతర్మథనం, పరిశీలన ఉంటే గొప్ప అనుభూతిని కల్గించే కథలు ఆవిష్కృతమవుతాయన్నారు. అనంతరం బాలమందిరం ఆధ్వర్యంలో జరిగిన డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థాయి కథల పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి రామచంద్రపురంకు చెందిన గోదావరి కవి డా. ర్యాలి శ్రీనివాస్ కథ ఆత్మగౌరవం, రెండవ బహుమతిగా పెదపళ్లకు గొడవర్తి శ్రీనివాసు కథ మైసూరు మల్లిగె, మూడవ బహుమతి ఆలమూరుకు చెందిన సూర్యాకుల కథ ఉగాది పచ్చడి, కన్సోలేషన్ బహుమతిగా పి గన్నవరం మండలం మానేపల్లికి చెందిన కె.వి. లక్ష్మణరావు కథ ఉభయకుశలోపరికి దక్కాయన్నారు. విజేతలను వైఖానస సంఘం ప్రముఖులు సత్కరించి నగదు, జ్ఞాపిక అందజేశారు. భాషా సాంస్కృతుల పరిరక్షణతో పాటు సమాజ హితం కోసం బాలమందిరం చేస్తున్న కృషిని వక్తలు అభినందించారు. కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఖండవిల్లి ప్రభాకరాచార్యులు, ప్రధాన కార్యదర్శి అంగర సింగుబాబు, మాకినీడి సూర్యభాస్కర్, యేడిద సూర్యగోపాలాచార్యులు, ఖండవిల్లి వేంకటేశ్వరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# టెక్స్ వర్సిటీతో ఆంధ్రా యువతకు అద్భుత అవకాశాలు

టెక్స్ వర్సిటీ భోధనతో భవిష్యత్లో కాకినాడ ప్రాంతాన్ని సాంకేతిక విద్యా హగ్గా మారుతుంది డా. కొల్లు ఆశాభావం..





**కాకినాడ మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** టెక్స్ వర్సిటీ విభాగాన్ని కాకినాడలో ప్రముఖుల సమక్షంలో ఆదివారం ఉదయం ప్రారంభించారు. ప్రముఖ ఎడ్యుకేషన్ సంస్థగా దేశంలో పేరొందిన టెక??స వర్సిటీ తన తొమ్మిదవ శాఖను నగరంలో స్థానిక కోకిల సెంటర్ సమీపాన ఏర్పాటు చేశారు. కాకినాడ సెంటర్ హెడ్ డాక్టర్ కొల్లు శ్రీనివాసరావు తొలుత స్వాగతం పలుకుగా ఎడ్యుకేర్ ఓవర్సీస్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అంగాని స్వామి వర్మ సెంటర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించగా ఆర్యన్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ చైర్ పర్సన్ సోఫియా తిరుమలరావు జ్యోతి ప్రజ్వనుల చేశారు. కార్యక్రమంలో కర్రీ పద్మశ్రీ నారాయణరావు, మాజీ డిప్యూటీ మేయర్ చోడిశెట్టి వెంకట సత్య ప్రసాద్, సన్రైజ్ ఆక్వా లాబ్స్ అధినేత రామ్మోహన్ రావు, ఫిషరీస్ డిపార్ట్మెంట్ విశ్రాంతి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వి వి రావు, టెక్స్ట వర్సిటీ మేనేజర్ భాస్కర్, జనరల్ మేనేజర్ ప్రతాప్ కుమార్, ప్రముఖ శ్రీశ్రీనివాసా మెరైన్ ఏజన్సీస్ సంస్థ అధినేత బడే గోవిందరావు తోపాటు పలువురు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. భారతదేశంలో వేగంగా ఎదుగుతున్న ఎడ్యుకేషన్ సంస్థ అయినా టెక్స్వర్సిటీ ప్రారంభంతో ఈ ప్రాంత యువతకు భవిష్యత్తులో అద్భుతమైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని సెంటర్ హెడ్ డాక్టర్ కొల్లు శ్రీనివాసరావు వివరించారు. ఇప్పటికే ఇండస్ట్రీకి అవసరమైన టెక్నాలజీ స్కిల్స్ ను సమగ్ర శిక్షణ ద్వారా యువతకు బోధించి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యమని డాక్టర్ శ్రీనివాసరావు వివరించారు. ఆరు సంవత్సరాల క్రితం స్థాపించబడిన టెక్స్ వర్సిటీ ద్వారా ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 50 వేల మందికి పైగా విద్యార్థులకు శిక్షణ అందించడం ద్వారా 90 శాతం పైగా ప్లేస్మెంట్ రికార్డ్ సాధించామని ఆయన వివరించారు. గూగుల్, మైక్రోసాఫ్ట్,ఏ డబ్ల్యూ ఎస్ సంస్థల భాగస్వామ్యంతో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ , ఫుల్ స్టాక్ డెవలప్మెంట్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి కోర్సులు అందిస్తున్నామని కొల్లు శ్రీనివాసరావు వివరించారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉపాధి అవకాశాలం కోసం ఆంధ్ర రాష్ట్ర విద్యార్థులు మరే రాష్ట్రాలకు ఉపాధి ఉద్యోగ అవకాశాలకు వెళ్లవలసిన అవసరం లేకుండా టెక్స్ వర్సిటీ శిక్షణ ద్వారా ఇక్కడే ఉపాధి అవకాశం తప్పక లభిస్తుందని డాక్టర్ కొల్లు శ్రీనివాసరావు వివరించారు. అకడమిక్స్ తో పాటు ప్రాక్టికల్ ఇండస్ట్రీస్ స్కిల్స్ ను కలిపి ఈ విద్యా విధానం ద్వారా విద్యార్థులకు విజయవంతమైన కెరీర్ కు బలమైన పునాది వేస్తుందని డాక్టర్ శ్రీనివాసరావు బోధనా విషయాలను వివరించారు. నగరములో టెక్స్ట వర్సిటీ ప్రారంభం ద్వారా స్థానిక యువతకు నాణ్యమైన టెక్నాలజీ విద్యను అందించడమే కాకుండా వారికి గ్లోబల్ కెరీర్ అవకాశాలకు సిద్ధం చేయడమే తమ లక్ష్యమని, రానున్న రెండు సంవత్సరాల్లో సుమారు 50,000 మందికి పైగా యువతకు శిక్షణ అందించి స్థానిక ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో టెక్స్ వర్సిటీ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన వివరించారు. అనంతరం ప్రారంభోత్సవ సందర్భంగా ఉచిత డెమో క్లాసులు నిర్వహించడంతోపాటు స్థానిక విద్యార్థులకు ప్రత్యేక స్కాలర్షిప్లను కూడా ఆయన ప్రకటించారు. అత్యాధునిక ల్యాబ్స్, అనుభవజ్ఞులైన ట్రైనర్లు ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ తరగతులు వంటి సౌకర్యాలతో ఈ కేంద్రం విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన వివరించారు.

## మెగా పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

టిడిపి మండల అధ్యక్షులు నందిపిల్లి వెంకటరమణ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల గుమ్మడికొండ గ్రామంలో 23.. వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటల నుండి మెగా పశు వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని నందిపల్లి వెంకటరమణ తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు పాల్గొనడం జరుగుతుందని మండలంలో అన్ని పంచాయతీల నుంచి రైతులు పశువులను తీసుకొని వచ్చి తమ పశువులకు ఉన్న సమస్యలను వైద్యులకు వివరించి వైద్యం చేయించుకోవాల్సిందిగా కోరుచున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ నాతవరం కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అప్పిరెడ్డి మాణిక్యం గన్నవరం కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ సింగంపల్లి సన్యాసి దేముడు మాజీ ఎంపీపీ నేతల విజయ్ కుమార్ శెట్టి గోపి తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

Si టి.రఘునాథరావు



**జగ్గంపేట మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాద నివారణకు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు తెలిపారు.ఈ తనిఖీలలో భాగంగా జగ్గంపేట- గోకవరం రోడ్డులో ఆదివారం సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న పలువురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై రఘునాధరావు తెలిపారు..మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు..పోలీసులకు పట్టుబడితే కోర్టు జైలు శిక్ష లేదా పదివేల రూపాయలు అపరాధ రుసుము విధించడంజరుగుతుందన్నారు.ముఖ్యంగా రహదారి భద్రతా నియమాలు ప్రతి ఒక్క వాహనదారుడు పాటించాలన్నారు..

## తువ్వదొడ్డిలో వైసీపీకి ఎదురుదెబ్బ..

టీడీపీలో చేరిన 10 కుటుంబాలు




**దేవనకొండ మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై తువ్వదొడ్డి గ్రామస్తులు టీడీపీ బాట పట్టారు. ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి నాయకత్వంపై నమ్మకంతో ఆదివారం పలువురు వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు.కర్నూలు పార్లమెంట్ ప్రధాన కార్యనిర్వహణ కార్యదర్శి గుండ్లకొండ రాందాస్ గౌడ్.టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్.సుమారు 10 వైసీపీ కుటుంబాలకు చెందిన ముఖ్య నేతలు టీడీపీ కండువా కప్పుకున్నారు. వారిలో చిన్న మద్దిలేటి,?సుధాకర్,?గంగాధర్,?తలారి నరసిహుడు,?గువ్వల గంగన్న,?మధుసూదన్,?చిన్న రామలింగడు,?మహేష్ ఆచారి,?రామాంజనేయులు,?ఈ కార్యక్రమంలో మండల సొసైటీ చైర్మన్ రాజశేఖర్ గౌడ్, టీడీపీ నాయకులు మల్లికార్జున గౌడ్, నాగరాజు గౌడ్, పొట్లపాడు వెంకటేష్, కాకర్ల శాంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.నూతనంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి కేవలం చంద్రబాబు నాయుడు గారితోనే సాధ్యమని, అందుకే తాము టీడీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు.

## మార్చి 28వ తేదీన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాకను జయప్రదం చేయండి ఎమ్మార్పీఎస్

28వ తేదీన జరగబోయే కార్యక్రమం కరపత్రాల విడుదల



**మార్చి 22 (అఖండ భూమి న్యూస్):** కర్నూల్ జిల్లా, పత్తికొండ నియోజకవర్గం,వెల్దుర్తి మండలం,బుక్కపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా వెల్దుర్తి స్థానిక కార్యాలయం నందు కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మాజీ మండలాధ్యక్షుడు నాయకంటి గిడ్డయ్య అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా జిల్లా ఇన్చార్జి దుమ్ము వెంకటేశ్వర్లు (చిన్న) మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ........ భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు మరువలేనివని వారు గుర్తు చేశారు అదేవిధంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ వెల్దుర్తి మండలానికి వస్తున్న సందర్భంగా మండలం లో వుండబడే అన్ని గ్రామాలనుండి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల జాతీయ నాయకత్వం, రాష్ట్ర నాయకత్వం, జిల్లా నాయకత్వం,మండలా నాయకత్వం, గ్రామస్థాయిలో ప్రతి గ్రామం నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొనీ ఆయనకు ప్రతి గ్రామాల నుండి వేలాదిగా తరలివచ్చి ఘన స్వాగతం పలకాలని వారన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాసపోగు బజారు మాదిగ, గిడ్డయ్య మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షులు దేవదానం మాదిగ,జె.బజారు మాదిగ, మోష మాదిగ, సూరిబాబు మాదిగ, రాంబాబు మాదిగ, వెంకట్రాముడు మాదిగ,శివన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహపర్వం %- 3

రమాయణం



అక్క పదో తరగతి అయిపోగానే వరంగల్‌లోని పింగళి మహిళా కళాశాలలో ఇంటర్‌లో చేరింది. నాన్న వైపుగానీ అమ్మ వైపుగానీ అప్పటికి మా కజిన్స్‌లో ఎవరూ.. పదో తరగతికి మించి చదవలేదు. మా చదువుల కోసం అమ్మా, నాన్నా.. మరీ ముఖ్యంగా అమ్మ మా బంధువుల నుంచి ఎన్నో మాటలు ఎదుర్కోవాల్సి వచ్చిందట. 'ఆడ పిల్లలకు పై చదువులెందుకు?! చదువుకున్న పిల్లలు మన మాటింటరా?! అత్తగారింట్ల అణిగి మణిగి ఉంటరా?! వయసొచ్చినాక ప్రేమలు దోమలు అనకుండ ఉంటరా?! ఏమోనమ్మా.. నేనైతె మా పిల్లకు చదువు బంజేసి ఇంటి పని, వొంట పని నేర్పిస్తున్న. మొగణికి, పిల్లలకు ఒండి పెట్టుకుంటె చాలు. అయినా, మొగోల్లకు తెల్వకుంటె ఆడోళ్లన్న చెప్పొద్దా?! మందిండ్లల్ల ఉంచి చదివిచ్చుడు ఏంది?!' ఇలా.. నాన్న తరఫువాళ్లు రకరకాల మాటలు అన్నారని అమ్మ చెబుతుండేది. అప్పటికి ఆ కాలేజీలో హాస్టల్ వసతి లేకనో, అమ్మానాన్నలకు హాస్టల్‌లో ఉంచడం ఇష్టం లేకనో, మరెందుకనో గానీ.. అక్కను మా చిన్నాయన కూతురైన లక్ష్మి అక్కయ్య ఇంట్లో ఉంచారు. ఆ బావ ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేసేవారు. అక్కను ఉంచినందుకు కొంత డబ్బు, కొన్ని బియ్యం ఇచ్చేవారు. ఎటూ మాకు పండినవి, ఇంకేమైనా కావాలంటే తెప్పించి మరీ పంపేవారు. మమ్మల్ని మా ఊరి బడిలో చేర్చడానికి కూడా రాకుండా ఎవర్నో తోడిచ్చి పంపిన నాన్న.. అక్క కోసం మాత్రం ఆ కాలేజికి వెళ్లాడు. "వాండ్ల క్లాసుల మన పిల్లే అందరికంటె చిన్నగ ఉన్నది. ఎప్పుడు, ఎవరింట్ల ఒక్కతి ఉండలేదు. ఎట్లుంటదో ఏందో!" అని అమ్మతో అనడం విన్నాను. అప్పుడు నాన్న కళ్లల్లో నీళ్లు చూశాను. ఆ తరువాత రోజుల్లో నేనూ ఓసారి అక్కతో వాళ్ల కాలేజీ చూడటానికి వెళ్లాను. ఆ పింగళి కాలేజీ ఒక రాజభవనంలా ఉండేది. అప్పటి నిజాం రాజ్యంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన పింగళి వెంకట్రామ రెడ్డి తన తమ్ముళ్లతో కలిసి వరంగల్‌లో మహిళా విద్య కోసం 1965లో తమ స్వంత భవనాన్ని కాలేజీ కోసం ఇచ్చేశారట. అలా కాలేజీకి వాళ్ల పేరు వచ్చింది. ఇప్పుడంతా కలిసిపోయింది గానీ, హనుమకొండను ఆనుకొని ఉన్న వడ్డేపల్లి ఊరిలో ఈ కాలేజీ ఉండేది. మెయిన్ రోడ్‌కు ఉండదు కనుక.. కాలేజీకి కూడా ఆర్టీసీ వాళ్ల స్పెషల్ బస్సులు ఉండేవి. వరంగల్, హనుమకొండల్లో అప్పటికే.. అంటే 1974లోనే లోకల్ బస్సులుండేవి. హైదరాబాద్ తరువాత ఒక్క వరంగల్‌లోనే సిటీ బస్సులు ఉన్నాయని అందరూ చెప్పుకొనేవారు. అక్క వాళ్ల కాలేజీ చాలా అందంగా ఉండేది. తెల్లగా, సినిమాల్లో చూపించే రాజ ప్రాసాదంలా ఉండేది. పెద్ద పెద్ద తరగతి గదులు, పొడవాటి వరండాలు, క్యాంటీను, ఆవరణలో చెట్లు %ా% నాకైతే భలే నచ్చింది. అక్కకు అక్కడ సరోజ, విజయ, సంధ్య, ఉష.. ఇలా ఎందరో కొత్త స్నేహితులయ్యారు. స్కూల్లో అక్క ఫ్రెండ్ అయిన ఇంద్రాణి కూడా అదే కాలేజీలో చేరి మళ్లీ క్లాస్‌మేట్ అయ్యింది. ఆ తరువాత రోజుల్లో ఆ స్నేహం మరింత బలపడి, ఇంద్రాణి, సరోజ, విజయ, సంధ్య.. ఆ నలుగురు ఒక జట్టు, దేహాలు వేరైనా ప్రాణం ఒక్కటే అన్నట్టు ఉండేవారు. అది కుటుంబ స్నేహంగా మారి, గత యాభై ఏళ్లుగా ఇప్పటికీ చెక్కు చెదరకుండా నిలిచి ఉంది. వాళ్లతో నా స్నేహమూ అలాగే కొనసాగుతూ ఉంది. ఇంద్రాణితో నాకు అప్పటికే ఆరేళ్ల అనుబంధం ఉంది గనుకా.. నేనూ తనూ ఎన్నో ముచ్చట్లూ, జోకులూ చెప్పుకునేవాళ్లం గనుకా.. నేను తనను పేరుతోనే పిలిచేదాన్ని. సరోజక్క కొంచెం పెద్దరికంగా ఉండేది గనుక తనను 'అక్కా' అంటాను. వాళ్లు పక్కా ఆంధ్రావాళ్లు. వాళ్ల నాన్న రైల్వేలో ఎక్స్‌ప్రెస్ గార్డు. వాళ్లు కాజీపేటలోని రైల్వే క్వార్టర్స్‌లో ఉండేవారు. సరోజక్క ఎంతో సౌమ్యురాలు, మృదు స్వభావి. చాలా ప్రేమను పంచుతుంది. ఓసారి హనుమకొండకు వెళ్లినప్పుడు అక్కతో కలిసి సరోజక్కవాళ్ల ఇంటికి వెళ్లాను. ఆ రాత్రి అక్కడే పడుకున్నాం. బంధువులు కాకుండా ఎవరైనా కొత్త వాళ్లింట్లో ఉండటం అదే మొదలు. వాళ్ల మాటలన్నీ నాకు ఎంతో విచిత్రంగా అనిపించేవి. పుస్తకాల్లో, సినిమాల్లో వాడే భాష కాకుండా, రోజూ మన చుట్టూ వినిపించే భాష కాకుండా అదేమిటో కొత్తగా అనిపించేది. "నువ్వు అక్కడ పడుకో! సంధ్యా, రమా ఆ పెద్ద మంచం ఎక్కి పడుక్కుంటారు. వాళ్లకి దుప్పట్లూ, దిళ్లూ ఇవ్వు" అనేది వాళ్లమ్మ. మాకేమో పందుకునుడు, చద్దర్లు, మెత్తలు అనడం అలవాటు. మొదటిసారి పూర్తి ఆంధ్రా కుటుంబాన్ని చూసినందుకు ఆశ్చర్యంగా ఉండేది. వాళ్లమ్మ కొంచెం నిశ్శబ్దంగా ఉండేది గానీ.. సరోజక్క, వాళ్ల నాన్న, తమ్ముడు అందరూ ఎక్కువగా.. అంటే నాన్ స్టాప్‌గా మాట్లాడేవారు. వాళ్ల మాటలన్నీ తమాషాగా అనిపించేవి. సరోజక్క వాళ్ల నాన్న చాలా ఆప్యాయంగా ఉండేవాడు. ఆ తరువాత ఎన్నో ఏళ్లపాటు వాళ్లింటికి చాలాసార్లు వెళ్లామంటే.. ఆ ప్రేమ, ఆప్యాయతలే కారణం. అయితే, నాకో విషయం చాలా ఆశ్చర్యం కలిగించేది. సరోజక్క వాళ్ల నాన్న.. "రాజీ.. కాఫీ ఇవ్వు. రాజీ.. మంచి నీళ్లివ్వు. రాజీ.. వేడి నీళ్లు పెట్టు. రాజీ.. నా దువ్వెనెక్కడ?!" అంటూ, ప్రతి దానికీ భార్యని పిలుస్తుండేవాడు. ఆవిడ ఎక్కడ ఉన్నా, ఏం చేస్తున్నా.. "వస్తున్నానండీ.. తెస్తున్నానండీ.." అంటూ ఎంతో భయభక్తులతో , వినయంగా చేస్తున్న పని వదిలేసి ఆయన్ని అటెండ్ అయ్యేది. ఇలా ఎప్పుడూ చూడని నాకు వింతగా ఉండటమే కాదు.. కొన్ని పనులు ఆయన చేసుకోవచ్చుగా అనిపించేది. అయితే సరోజక్క వాళ్ల తమ్ముడు రాజు మాత్రం వాళ్లమ్మకు పనుల్లో సహాయం చేయడం నాకు నచ్చేది. అతను కూడా జూనియర్ కాలేజీలో ఇంటర్ చదువుతుండేవాడు. పాటలు పాడుతుండేవాడు. తరువాతి రోజుల్లో వరంగల్ ఆర్ఈసీ (ఇప్పుడు ఎన్ఐటీ)లో ఇంజినీరింగ్ చేసి, ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ఎంటెక్ చేసి.. ఆ తరువాత అమెరికా వెళ్లాడు. మేము అందరిలా రాజును ముందు జాగ్రత్తగా 'రాజన్నయ్యా!' అనకుండా.. 'రాజూ' అనే పిలిచేవాళ్లం. అతను కూడా మా అందరితో సరదాగా ఉండేవాడు. ఇక సరోజక్క వయసులో నాలుగైదేళ్లు పెద్దది గానీ, ఎంతో పెద్దదానిలా "ఏం కావాలమ్మా?! ఏం తింటావు?" అంటూ అడుగుతుండేది. బాగా గారాబం చేసేది. తను ఆ కాలనీలోనే కాకుండా ఫ్రెండ్స్‌కీ, తెలిసినవాళ్లకీ తోచినంత సహాయం చేస్తూ, తనకు ఇబ్బంది అయినా పైకి చెప్పకుండా ఉండేది. అందుకే.. సరోజక్కకు మేము 'మదర్ థెరిస్సా' అని నిక్‌నేమ్ పెట్టాం. ఆమె ఇప్పటికీ అలాగే ఉంటున్నది కూడా.

# భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగాలా వద్దా వైద్య నిపుణులు ఏమంటున్నారు

భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగవద్దని కొందరు చెబుతుంటారు. నీళ్లను తాగడం వల్ల జీర్ణ రసాలు సరిగ్గా ఉత్పత్తి కావని, తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాదని, దీంతో అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయని అంటుంటారు. అయితే కొందరు మాత్రం భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగితేనే మంచిదని, ఇది ఆహారంతో సరిగ్గా కలుస్తుందని, ఆహారం సులభంగా జీర్ణం అయ్యేందుకు నీళ్లు ఎంతగానో దోహదపడతాయని అంటుంటారు. అయితే వీటిలో ఏది నిజం, ఎవరు చెబుతున్నది అర్థం చేసుకోవాలి, దేన్ని పాటించాలి.. అని చాలా మంది కన్‌ఫ్యూజ్ అవుతుంటారు. అయితే ఈ విషయంలో డాక్టర్లు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.


**అర గ్లాసు చాలు..**

భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగితేనే మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. దీంతో మనం తిన్న ఆహారం సులభంగా పేగుల్లో కదులుతుంది. దీని వల్ల ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. అలాగే మలబద్దకం అన్నది ఉండదు. అయితే భోజనం చేసేటప్పుడు మరీ ఎక్కువ నీటిని తాగకూడదు. అర గ్లాసు నీళ్లను మాత్రమే తాగాలని అంటున్నారు. దీని వల్ల మనం తినే ఆహారం పేగుల్లో సులభంగా కదులుతుంది. అలాగే గొంతు పట్టేయకుండా ఉంటుంది. కాస్త నీటిని తాగితే ఫర్వాలేదు. జీర్ణాశయం అందుకు అనుగుణంగా ఆమ్లాలను ఉత్పత్తి చేస్తుంది. అయితే ఎక్కువ నీటిని మాత్రం తాగకూడదు. అలా చేస్తే కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు వస్తాయి.

**30 నిమిషాల ముందు..**

ఇక భోజనం చేయడానికి 30 నిమిషాల ముందు నీళ్లను తాగితే మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల మనం తినే ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా గ్రహిస్తుంది. అలాగే మలబద్దకం సమస్య ఉండదు. ఈ విధంగా నీళ్లను తాగడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఫలితంగా ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో సహాయ పడుతుంది. అలాగే భోజనం చేసిన అనంతరం నీళ్లను 30 నిమిషాలు ఆగాక తాగాలి. దీంతో తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. గ్యాస్ సమస్య ఉత్పత్తి అవకుండా ఉంటుంది. జీర్ణ సమస్యలు ఉండవు.

**కూల్ డ్రింక్స్, సోడాలు..**



అయితే చాలా మంది భోజనం చేసే సమయంలో కూల్ డ్రింక్స్, సోడా వంటి పానీయాలను సేవిస్తుంటారు. భోజనం చేసే సమయంలో ఎట్టి పరిస్థితిలోనూ వీటిని తాగరాదు. ఇవి జీర్ణ క్రియకు ఆటంకం కలిగిస్తాయి. మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం శోషించుకోకుండా చూస్తాయి. దీంతో మనకు పోషకాలు సరిగ్గా లభించవు. అలాగే మనం తినే ఆహారం కూడా సరిగ్గా జీర్ణం కాదు. ఫలితంగా అది శరీరంలో కొవ్వుగా పేరుకుపోతుంది. ఇది బరువును పెంచుతుంది. కనుక భోజనం చేసేటప్పుడు సోడాలు, కూల్ డ్రింక్స్ తాగకపోవడమే మంచిది. ఇలా ఆహారం, నీరు విషయంలో నియమాలను పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చు. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది.

# బీజేపీకి దారి చూపుతున్న రేవంత్





సువిశాల భారతదేశంలో తెలంగాణ ఒక రాష్ట్రం మాత్రమే. కానీ, దేశాన్ని పాలిస్తున్న ప్రధాని మోదీకి మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ దారి చూపుతున్నారు. ఇబ్బంది వచ్చినప్పుడల్లా ఆదుకుంటున్నారు. ఇదేదో వ్యంగ్యంగా చెప్తున్న మాట కాదు, ఇప్పటివరకు దేశంలో జరిగిన వివిధ రాష్ట్రాల ఎన్నికల్లో ఇబ్బందుల్లో ఉన్న బీజేపీని రేవంతే ఆదుకుంటున్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రెండు ప్రధాన రాష్ట్రాలు కర్ణాటక, తెలంగాణ ప్రభుత్వాల పనితీరు దేశవ్యాప్తంగా బీజేపీకి ప్రచారానికి ఉపయోగపడుతున్నది. ఇంకా చెప్పాలంటే, తెలంగాణ ఇంకాస్త ఎక్కువగానే ఉపయోగపడుతున్నది. తెలంగాణలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో పాటు 'టీఎస్'ను 'టీజీ'గా మార్చడం, తెలంగాణ తల్లి విగ్రహ మార్పు, తెలంగాణ అస్తిత్వ గుర్తులను చెరిపివేయడం లాంటి చర్యలను దేశవ్యాప్తంగా బీజేపీ బాగానే వాడుకుంటున్నది. ఇప్పటికే ఢిల్లీలోని వీధుల పేర్లను బీజేపీ మార్చేసింది. రాజ్యాంగాన్ని కూడా బీజేపీ మారుస్తుందని కాంగ్రెస్ విమర్శిస్తున్నది. జాతీయ పతాకం.. మూడు రంగుల కాంగ్రెస్ జెండాను పోలి ఉందని, దాన్ని మార్చాలని కాంగ్రెసేతర పక్షాలు గతంలో డిమాండ్ చేశాయి. ఇప్పుడు కూడా మోదీ సర్కార్‌పై ఈగ వాలకుండా ఉండేలా రేవంత్ రెడ్డి చర్యలు కనిపిస్తున్నాయి. తెలంగాణ తల్లిని కాంగ్రెస్ తల్లిలా మార్చిన హస్తం పార్టీ బీజేపీ చేపట్టే మార్పులను ఏమని ప్రశ్నించగలదు? హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రధానంగా తెలంగాణలోని రేవంత్ పాలన గురించే మోదీ ప్రచారం చేశారు. హర్యానాలో ఎగ్జిట్ పోల్స్‌లోనే కాదు, చివరికి ఓట్ల లెక్కింపు ప్రారంభంలో సైతం కాంగ్రెస్ గెలుస్తుందనే అనిపించింది. తీరా బీజేపీ ఘన విజయం సాధించింది. మహారాష్ట్రలోనూ కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తుందని మొదటినుంచీ వినిపించగా.. బీజేపీ కూటమి ఏకపక్షంగా విజయం సాధించింది. ప్రత్యేకించి, కర్ణాటక, తెలంగాణల్లోని కాంగ్రెస్ ప్రభుత్వాల పాలన మహారాష్ట్రలో కాంగ్రెస్‌ను బాగా ఇబ్బంది పెట్టింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే మీడియా సమక్షంలో వెల్లడించారు. 'మేమేమో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పథకాలు అద్భుతంగా అమలవుతున్నాయని ప్రచారం చేస్తుంటే, మీరేమో ఉచిత బస్సు పథకం అమలు చేయలేకపోతున్నాం, సమీక్షిస్తాం అని చెప్తున్నారు. ఇదేం పద్ధతి' అని సొంత పార్టీ పాలకులను బహిరంగంగా నిలదీశారు. మోదీ కూడా సరిగ్గా ఇదే పని చేశారు. మహారాష్ట్రలో ప్రతి సమావేశంలోనూ కర్ణాటక, తెలంగాణ సర్కార్ల వైఫల్యాలను ఎత్తిచూపారు. ప్రత్యేకించి, ఆరు గ్యారెంటీలంటూ తెలంగాణలో అధికారంలోకి వచ్చి అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని విస్తృతంగా ప్రచారం చేశారు. ఒక దశలో మహారాష్ట్ర ఎన్నికలు కాస్త తెలంగాణ ఎన్నికలు అనుకునేట్టుగా మారిపోయాయి. ముఖ్యమంత్రి రేవంత్‌తో పాటు మంత్రులు మహారాష్ట్రలో బైఠాయించి ప్రచారం చేశారు. ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని కోట్ల రూపాయల తెలంగాణ సొమ్మును వెచ్చించి మహారాష్ట్ర పత్రికల్లో ప్రకటనలు ఇచ్చారు. అయితే, ఆరు గ్యారెంటీల్లో ఉచిత బస్సు మినహా ఏదీ అమలుకు నోచుకోలేదని, మహిళలకు నెలకు రూ.2500, పింఛన్ 4 వేలకు పెంపు, రైతుబంధు తదితర హామీలు అమలు కాలేదని బీజేపీ ప్రచారం చేసింది. ఆ ప్రచారం బాగానే ప్రభావం చూపింది. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనం. ప్రతిపక్షాలకు ఏమైనా మాట్లాడే అవకాశం ఉంటుంది. కానీ, అధికార పక్షానికి మాత్రం తాము ఇచ్చిన హామీలను నేరవేర్చడం తప్ప విపక్షంపై విమర్శలు చేసే అవకాశం ఉండదు. విమర్శలు చేసినా దాని ప్రభావం తక్కువే. కేంద్రంలో బీజేపీ పదేండ్ల నుంచి అధికారంలో ఉన్నది. నిజానికి, విపక్షాలు చేసే విమర్శలకు సమాధానం చెప్పాల్సిన స్థానంలో బీజేపీ ఉంది. అంతే తప్ప తాను విమర్శించే పరిస్థితిలో లేదు. కానీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో వైఫల్యాలను, అమలుకు నోచుకోని హామీలను బీజేపీ అన్ని రాష్ట్రాల్లో ప్రచారం చేస్తున్నది. మహాత్మాగాంధీ స్థానంలోనే సర్దార్ పటేల్‌ను నిలిపిన బీజేపీకి కాంగ్రెస్ గుర్తులను చెరిపేసి కొత్త గుర్తులను తెరపైకి తీసుకురావడం పెద్ద కష్టమేమీ కాదు. ఏమైనా ఇబ్బందులు, విమర్శలు వస్తే తెలంగాణలో కాంగ్రెస్ మార్చిన గుర్తులు బీజేపీకి ఉపయోగపడతాయి. కేసీఆర్‌పై తీవ్రమైన వ్యతిరేకతతో కాంగ్రెస్ పేర్ల మార్పు కార్యక్రమాన్ని ముందటేసుకున్నది. అంతేతప్ప ఈ మార్పుల వల్ల తెలంగాణకు ఒరిగేదేమిటో ఎవరికీ తెలియదు. తనకు ధైర్యం, భవిష్యత్తుపై ఆశ ఉండాలని దేవుడిని అత్యంత బలవంతుడైన రూపంలో మనిషి రూపొందించుకున్నాడు. అందుకే, తనకు లేనటువంటి బంగారు కిరీటాలు, నాలుగు చేతులను దేవుళ్లకు ఉన్నట్టు భావించాడు. శక్తివంతుడైన దేవుడు తనను కాపాడుతాడనేది మనిషి నమ్మకం. అదే విధంగా భరతమాతను, తెలుగుతల్లిని వివిధ రాష్ట్రాలవాళ్లు తమ మాతలను రూపొందించుకున్నారు. కాంగ్రెస్ వాదన, కాంగ్రెస్ అనుకూల కవుల వాదన ప్రకారం సగటు పేద మహిళలా తెలంగాణ మాత విగ్రహం ఉండాలనుకుంటే.. భారతమాత కూడా పేద మాతగానే ఉండాలి కదా? వాస్తవానికి, భారతమాత కిరీటం, బంగారు ఆభరణాలతోనే ఉంది కదా? ఆరు దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో దేశంలోని 80 శాతం మంది ఇంకా దారిద్ర్యరేఖకు దిగువనే ఉన్నారు. 80 కోట్ల కుటుంబాలకు ఇప్పటికీ కేంద్రం సబ్సిడీ బియ్యం ఇస్తున్నది. కాంగ్రెస్ వాదన ప్రకారం ఇప్పుడున్న భరతమాత స్థానంలో నిరుపేద మహిళను భరతమాతగా ఎంపిక చేసుకోవాలేమో! రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనకు ఇంకా నాలుగేండ్లు మిగిలి ఉన్నాయి. మహిళలందరినీ కోటీశ్వరులను చేస్తామని ముఖ్యమంత్రి, మంత్రులు పదే పదే చెప్తున్నారు. ఇప్పుడు మామూలుగా ఉన్న తెలంగాణ తల్లి కొత్త విగ్రహం స్థానంలో నాలుగేండ్ల తర్వాత కోటీశ్వరురాలైన తెలంగాణ తల్లి విగ్రహాన్ని తెస్తారా? ఏటా జీడీపీ లెక్కలు వస్తాయి. ఆ లెక్కలను బట్టి తెలంగాణ తల్లి రూపానికి మార్పులు చేస్తారేమో? కొందరు కవులకు కోటి రూపాయలు, హైదరాబాద్‌లో 300 గజాల భూమి నజరానాగా ప్రకటించారు. అయితే, 'ఒకవైపు సాంస్కృతిక విధ్వంసానికి పాల్పడుతూ మరోవైపు నజరానాలా?' అని ప్రముఖ కవి నందిని సిధారెడ్డి ఆ పురస్కారాన్ని తిరస్కరించారు. మరో కవి సుద్దాల అశోక్ తేజ మాత్రం కొత్త విగ్రహంలో తన తల్లి రూపం కనిపించిందని మురిసిపోయారు. ఈ నేపథ్యంలో 'తెలంగాణ ఉద్యమంలో అశోక్ తేజ ఎక్కడ?' అని కొందరు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న రోజుల్లో చంద్రబాబు నివాసంలో సుద్దాల చాలాసార్లు కనిపించారు. టీడీపీ ప్రచారానికి పాటలు రాశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా 'తలుపులు మూసి రాష్ట్రాన్ని విభజిస్తారా?' అని టీడీపీ కోసం ఆయన పాటలు రాశారు. పాటలు రాయడం ఆయన వృత్తి. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వ చర్య తెలంగాణ కవుల మధ్య చిచ్చుపెట్టినట్టు అయింది. నజరానాల వల్ల ప్రభుత్వం ఆశించిన ప్రయోజనం కన్నా వ్యతిరేక ప్రభావమే ఎక్కువ కలుగుతుంది. అక్బర్ రోడ్ వంటి పేర్ల మార్పుతో బీజేపీ ఏ ప్రయోజనమైతే ఆశించిందో అది ఆ పార్టీకి దక్కింది. పేర్ల మార్పుపై కాంగ్రెస్ ఎంత వ్యతిరేకిస్తే బీజేపీకి అంత లాభం అది ఫలితాల్లో కనిపించింది కూడా. కానీ, తెలంగాణలో కాంగ్రెస్ చేస్తున్న ఈ పేర్ల మార్పుతో రేవంత్ రెడ్డి ఇగో సంతృప్తి పడవచ్చు. అంతిమంగా కాంగ్రెస్‌కే నష్టదాయకం. పైగా ఈ అంశం దేశవ్యాప్తంగా అన్ని చిహ్నాల మార్పునకు బీజేపీకి ఉపయోగపడుతుంది. కాంగ్రెస్ వాదన, కాంగ్రెస్ అనుకూల కవుల వాదన ప్రకారం సగటు పేద మహిళలా తెలంగాణ మాత విగ్రహం ఉండాలనుకుంటే.. భరతమాత కూడా పేద మాతగానే ఉండాలి కదా? వాస్తవానికి, భారతమాత కిరీటం, బంగారు ఆభరణాలతోనే ఉంది కదా? ఆరు దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో దేశంలోని 80 శాతం మంది ఇంకా దారిద్ర్యరేఖకు దిగువనే ఉన్నారు. 80 కోట్ల కుటుంబాలకు ఇప్పటికీ కేంద్రం సబ్సిడీ బియ్యం ఇస్తున్నది. కాంగ్రెస్ వాదన ప్రకారం ఇప్పుడున్న భరతమాత స్థానంలో నిరుపేద మహిళను భరతమాతగా ఎంపిక చేసుకోవాలేమో!

# చలివేంద్రం ప్రారంభించిన ఎస్సై నరేష్

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు..









**వెల్దుర్తి మార్చి 22 (అఖండ భూమి) :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణం నందు బింగి దొడ్డి ఆటో స్టాండ్ లో ఆదివారం బింగ్ దొడ్డి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కల్లె శివన్న ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఆదివారం ఎస్సై నరేష్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వేసవి కాలం నందు ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు చల్లని నీటిని అందించినటువంటి బింగ్ దొడ్డి కల్లెశివన్నను అభినందించారు. అనంతరం కళ్ళే శివన్న కుమారుడు కార్తికేయ చేతుల తో గ్లాసులలో నీటిని పట్టి ప్రజలకి ఇవ్వడం జరిగింది. మొదటి గ్లాస్ నీటిని ఎస్ఐ నరేష్ కు అందించారు. ఆ తర్వాత ప్రజలు నీటిని తాగి దాహార్తిని తీర్చుకున్నారు. మట్టి నీటి కుండలలో నీటిని నింపి మినరల్ వాటర్ ప్రజలకు మరియు ఆటో స్టాండ్ నందు ఉన్నటువంటి డ్రైవర్లకు దాహం తీర్చేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు బింగు దొడ్డి గ్రామానికి చెందిన మహేంద్ర రెడ్డి, రాంగోపాల్, బాలు, ఆర్ రాజశేఖర్, లక్ష్మణ కుమార్, కే మదిలేటి, వెల్దుర్తికి చెందిన 108 డ్రైవర్ ఉస్మాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# పుట్ట గొడుగులు.. పుట్టెడు మేలు



శీతాకాలంలో వచ్చే అనేక ఆరోగ్య సమస్యలకు పుట్టగొడుగులు చెక్ పెడతాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. రోగనిరోధక శక్తిని పెంచడంతోపాటు గుండె, జీర్ణ సమస్యలు, మధుమేహం వంటి దీర్ఘకాలిక సమస్యల నుంచి పుట్టగొడుగులు కాపాడతాయి. ఈ చలికాలం పుట్టగొడుగులతో రకరకాల పదార్థాలు చేసుకొని, ఆరగించినట్లయితే.. రుచితోపాటు ఆరోగ్యాన్నీ పొందొచ్చు. పుట్టగొడుగుల్లో యాంటి ఆక్సిడెంట్లు, బీటా %-% గ్లూకాన్ వంటి పోషకాలు ఎక్కువ. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. చలికాలంలో ఎదురయ్యే ఇన్‌ఫెక్షన్ల నుంచి పోరాడే శక్తినిస్తాయి. ఇందులో ఉండే సెలీనియం లాంటి శక్తివంతమైన యాంటి ఆక్సిడెంట్లు.. శరీరంలోని ఫ్రీరాడికల్స్‌ను తగ్గిస్తాయి. వీటిల్లో కేలరీలు, కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటాయి. ఫలితంగా, గుండె జబ్బుల నివారణలో కీలకంగా పనిచేస్తాయి. మానసిక ఒత్తిడి, కీళ్ల నొప్పులు, మధుమేహం లాంటి దీర్ఘకాలిక సమస్యల నుంచి పుట్టగొడుగులు గట్టెక్కిస్తాయి. పుట్టగొడుగుల్లో లభించే పాలీశాకరైడ్స్.. శరీరంలో క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయని వివిధ పరిశోధనల్లో వెల్లడైంది. ముఖ్యంగా.. రొమ్ము క్యాన్సర్, ప్రొస్టేట్, పెద్దపేగు క్యాన్సర్ నుంచి కాపాడటంలో పుట్టగొడుగులు ముందుంటాయి. సోడియం తక్కువగా ఉండటంతో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలోనూ ముందుంటాయి. బరువు తగ్గించేందుకు, జీర్ణ సమస్యల నుంచి బయట పడేందుకూ పుట్టగొడుగులు సాయపడుతాయి. పేగుల ఆరోగ్యాన్ని కాపాడి.. జీర్ణ సమస్యల నుంచి విముక్తికల్పిస్తాయి. మష్రూమ్స్‌లో రిబోఫ్లావిన్, నియాసిన్, పాంటోథెనిక్ యాసిడ్‌లు, విటమిన్లూ.. ఎక్కువే! ఇవి జీవక్రియ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలకంగా వ్యవహరిస్తాయి.

# ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి అమెజాన్ భారీ విరాళం



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది జనవరి 20వ తేదీన అమెరికాకు 47వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి భారీగా విరాళాలు అందుతున్నాయి. ఇప్పటికే మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్.. ట్రంప్‌కు 1 మిలియన్ డాలర్లు అంటే రూ.8.3 కోట్లు విరాళంగా ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ జాబితాలోకి ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ వచ్చి చేరింది. ట్రంప్ ప్రమాణ స్వీకార నిధికి అమెజాన్ 1 మిలియన్ డాలర్లు విరాళం ఇచ్చేందుకు సిద్ధమైంది. అంతేకాదు కంపెనీ తన ప్రైమ్ వీడియో సర్వీస్ లో కార్యక్రమాన్ని కూడా ప్రసారం చేయనున్నట్లు అమెజాన్ ప్రతినిధి గురువారం తెలిపారు. ఇందుకోసం అమెజాన్ మరో 1 మిలియన్ డాలర్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. వచ్చే వారం అమెజాన్ వ్యవస్థాపకులు జెఫ్ బెజోస్ ట్రంప్‌తో సమావేశం కానున్నట్లు తెలుస్తోంది.

# బన్నీ.. ఆ మూవీ ఉన్నట్టా? లేనట్టా?



**దీంతో ఆ సినిమా అనౌన్స్మెంట్ రావడంతో.. వంగాతో బన్నీ అనుకున్న మూవీ ఏమైందోనని అంతా డిస్కస్ చేసుకోవడం స్టార్ట్ చేశారు.**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, టాలెంటెడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్ లో ఓ మూవీ రూపొందనున్నట్లు కొన్ని నెలల క్రితం అనౌన్స్మెంట్ వచ్చిన విషయం తెలిసిందే. పుష్ప-2 తర్వాత బన్నీ, వంగా కాంబోలో మూవీ వస్తుందంటూ ప్రముఖ నిర్మాణ సంస్థ టీ సిరీస్ ప్రకటించింది. దీంతో అటు సినీ ప్రియులు.. ఇటు ఇద్దరి అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. సందీప్ రా& ఇంటెన్స్ మేకింగ్ కు బన్నీ యాక్టింగ్ పెర్ఫెక్ట్ సెట్ అవుతుందని అంతా సంబరపడిపోయారు. కానీ ఆ సినిమాపై అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి అప్డేట్ రాకపోవడం గమనార్హం. చెప్పాలంటే.. చాలా మంది ఆ మూవీ అనౌన్స్మెంట్ వచ్చిందన్న విషయమే మర్చిపోయారు. అయితే బన్నీ.. కోలీవుడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ తో వర్క్ చేయనున్నట్లు రీసెంట్ గా ప్రకటన వచ్చిన సంగతి తెలిసిందే. నటిపై పరువునష్టం దావా.. ఏకంగా రూ.100 కోట్ల షాక్! ప్రస్తుతం తమిళ డైరెక్టర్ అట్లీతో పని చేస్తున్న అల్లు అర్జున్.. ఆ తర్వాత లోకేష్ తో మూవీ చేయనున్నారు. దీంతో ఆ సినిమా అనౌన్స్మెంట్ రావడంతో.. వంగాతో బన్నీ అనుకున్న మూవీ ఏమైందోనని అంతా డిస్కస్ చేసుకోవడం స్టార్ట్ చేశారు. అసలు ఆ సినిమా ఉందో లేదా కూడా ఎలాంటి క్లారిటీ లేదని అంటున్నారు. ఒకవేళ ఉంటే.. అదేదో మరోసారి క్లారిటీ ఇస్తే బెటర్ అని అంతా అభిప్రాయపడుతున్నారు. అయితే ఇప్పుడు అల్లు అర్జున్.. అట్లీ దర్శకత్వం వహిస్తున్న మూవీ షూటింగ్ లో పాల్గొంటున్నారు. ఈ ఏడాది అక్టోబరు వరకు ఆ మూవీ చిత్రీకరణ జరగనున్నట్లు తెలుస్తోంది. అది కంప్లీట్ అయ్యాక.. లోకేష్ కనగరాజ్ తీయనున్న సినిమా సెట్స్ లోకి అల్లు అర్జున్ ఎంట్రీ ఇవ్వనున్నారట. ఆ సినిమా షూటింగ్ వచ్చే ఏడాదికి పూర్తి అవ్వనుందని అర్థమవుతోంది. ఉద్దేశం కాదు.. మాట్లాడిన తీరే తప్పు.. శివాజీ వ్యాఖ్యలపై హర్షవర్ధన్! ఆ రెండు కాకుండా.. అల్లు అర్జున్ లైనప్ లో త్రివిక్రమ్ తో ఓ మూవీ కూడా ఉంది. అది పక్కన పెట్టారని వార్తలు వస్తున్నా.. ఇంకా ఎలాంటి క్లారిటీ లేదు. కొందరు ఆ సినిమా డ్రాప్ అయిందని చెబుతుంటే, మరికొందరు మాత్రం చర్చల దశలోనే ఉందని అంటున్నారు. ఒక వేళ ఆ మూవీ కూడా ఉంటే.. అల్లు అర్జున్ మరో రెండు మూడేళ్ల వరకు చాలా బిజీగా ఉండనున్నారని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. అదే సమయంలో యానిమల్ అయిన వెంటనే స్పిరిట్ మూవీ కోసం వర్క్ చేయడం మొదలుపెట్టారు సందీప్ రెడ్డి వంగా. ఇప్పుడు షూటింగ్ ను జరుపుతున్న ఆయన.. ఆ తర్వాత యానిమల్ పార్క్ పై ఫోకస్ చేయనున్నారని తెలుస్తోంది. అనంతరం మహేష్ బాబు లేదా రామ్ చరణ్ తో సినిమా చేయొచ్చని టాక్ వినిపిస్తోంది. దీంతో సందీప్ కూడా కొన్నాళ్లపాటు బిజీనే. మరి బన్నీ, వంగా మూవీ ఫ్యూచర్ లో ఉంటుందో లేదో వేచి చూడాలి.

# నటిపై పరువునష్టం దావా.. ఏకంగా రూ.100 కోట్ల షాక్!

టీమిండియా టీ20 కెప్టెన్, స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ పై నటి ఖుషీ ముఖర్జీ గతంలో చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారిన విషయం తెలిసిందే. ఓ మీడియా ఈవెంట్ లో మాట్లాడిన ఖుషీ, సూర్యకుమార్ యాదవ్ గతంలో తనకు తరచూ మెసేజ్ లు చేసేవాడని చెప్పడంతో క్రికెట్ అభిమానులు అంతా ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. ఇప్పుడు ఆ వ్యాఖ్యలపై రెస్పాండ్ అయిన ముంబైకి చెందిన సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ ఫైజాన్ అన్సారీ.. నటి ఖుషీ ముఖర్జీపై పరువు నష్టం దావా వేశారు. జనవరి 13న ఘాజీపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన ఫైజాన్, రూ.100 కోట్లకు పరువు నష్టం కేసు నమోదు చేయాలని కోరారు. అంతే కాదు.. కేసు నమోదు కోసం ఆయన ముంబై నుంచి స్వయంగా ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్ కు వెళ్లడం గమనార్హం. ాశ్రీంశీ =ముఃం - బన్నీ.. ఆ మూవీ ఉన్నట్టా? లేనట్టా? ఫైజాన్ అన్సారీ మాట్లాడుతూ, ఇంటర్నేషనల్ లెవెల్ లో దేశానికి కీర్తి తెస్తున్న ఓ క్రికెటర్ ఇమేజ్ ను దెబ్బతీసేలా మాట్లాడటం బాధాకరమని అన్నారు. పబ్లిసిటీ కోసం, సోషల్ మీడియా ఫాలోయింగ్ పెంచుకోవడం కోసం సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాలపై ఆరోపణలు చేయడం ఫ్యాషన్ గా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖుషీపై కఠినమైన సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అయితే ఇప్పటికే తన కామెంట్స్ పై ఖుషీ ముఖర్జీ రెస్పాండ్ అయ్యారు. తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని అన్నారు. "సూర్యకుమార్ యాదవ్ తో నా మధ్య ఏమీ లేదు. మేం కేవలం స్నేహితులం మాత్రమే. ఒక సందర్భంలో అతడు మ్యాచ్ ఓడిపోయినప్పుడు బాధపడ్డాడు. అప్పుడు ఫ్రెండ్లీగా మెసేజ్ లు చేసుకున్నాం. అంతకు మించి ఏ సంబంధం లేదు" అని ఖుషీ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. ాశ్రీంశీ =ముఃం - ఉద్దేశం కాదు.. మాట్లాడిన తీరే తప్పు.. శివాజీ వ్యాఖ్యలపై హర్షవర్ధన్! తనను ఎవరితోనైనా లింక్ చేసి మాట్లాడటం తనకు అస్సలు నచ్చదని ఆమె పేర్కొన్నారు. "నేను ఏ క్రికెటర్ తోనూ డేటింగ్ చేయాలనుకోవడం లేదు. సూర్య నాకు మంచి స్నేహితుడు మాత్రమే" అంటూ చెప్పుకొచ్చారు. కానీ నెటిజన్లలో చాలామంది ఈ వివరణను కూడా పబ్లిసిటీ స్టంట్ గా భావించారు. మొత్తానికి ఒక్క కామెంట్ తో మొదలైన వ్యవహారం ఇప్పుడు చట్టపరమైన వివాదంగా మారింది. దీంతో ఇప్పుడు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. ాశ్రీంశీ =ముఃం - సీక్వెల్ సినిమాలో పాటలకే అంత టైమా? ఇక ఖుషీ ముఖర్జీ విషయానికొస్తే,. కోల్ కతాలో జన్మించిన ఆమె ఎంటీవీ ప్రసారం చేసిన స్ప్లిట్స్ విల్లా రియాలిటీ షో ద్వారా గుర్తింపు తెచ్చుకుంది. లవ్ స్కూల్ 3లో కంటెస్టెంట్ గా పాల్గొన్నారు. బాలీవుడ్ తో పాటు తెలుగు సినిమాల్లో కూడా ఖుషీ నటించారు. హార్ట్ ఎటాక్, దొంగ ప్రేమ, గుర్రం పాపిరెడ్డి, శృంగారం, మారియో వంటి చిత్రాల్లో నటించారు. ప్రస్తుతం వివిధ సినిమాలతో బిజీగా ఉన్న ఆమెకు సూర్య కామెంట్స్ వ్యవహారంలో ఊహించని షాక్ తగిలిందనే చెప్పాలి.



# సూపర్ స్టార్ డాటర్ అయినా రిజెక్ట్ చేశారట!

స్కూల్ డేస్‌లో జరిగే నాటకాల్లో పాల్గొనాలంటే సౌకర్యవంతంగా ఉండేది కాదు. నటన గురించి పెద్దగా ఆసక్తి ఉండేది కాదు.




ఎంత స్టార్ వారసులైనా టాలెంట్, అదృష్టం లేకపోతే రాణించడం కష్టం. ఇదే విషయం చాలా మంది నటవారసుల విషయంలో నిజమైంది. అయితే స్టార్ వారసులకు తిరస్కారం ఎదురైతే వారి బాధని వర్ణించలేం. ఇదే పరిస్థితిని బాలీవుడ్ సూపర్ స్టార్ షారుక్ ఖాన్ వారసురాలు సుహానా ఖాన్ ఎదుర్కొందట. ఆ టైమ్‌లో ఆ మాటలకు కన్నీళ్లు పెట్టుకుని భావోద్వేగానికి గురైందట. ఈ విషయాన్ని తాజాగా బయటపెట్టింది. తొలి నాళ్లలో తండ్రి బాటలో నటిగా మారాలని, ఎంతో పేరు తెచ్చుకోవాలని ఆశపడిందట. ాశ్రీంశీ =ముఃం - నటిపై పరువునష్టం దావా.. ఏకంగా రూ.100 కోట్ల షాక్! అయితే తాను స్కూల్ డేస్‌లో ఎదుర్కొన్న అవమానం కారణంగా తనకు నటనపై ఆసక్తి పోయిందని, నటనకు దూరంగా ఉండాలని అప్పట్లో నిర్ణయించుకున్నానని చెబుతోంది సుహానా ఖాన్. ఓ బాలీవుడ్ మీడియాతో ప్రత్యేకంగా ముచ్చటించిన సుహానా స్కూల్ డేస్‌లో తాను ఎదుర్కోన్న అవమానకరమైన సందర్భాన్ని వెల్లడించింది. నటన అంటే ఆసక్తి నుంచి అయిష్టతకు, ఆ తరువాత అత్యంత ప్రేమ భావన వరకు తన చుట్టూ జరిగిన ఆసక్తికరమైన ఓ సంఘటనని పంచుకుంది. ాశ్రీంశీ =ముఃం - బన్నీ.. ఆ మూవీ ఉన్నట్టా? లేనట్టా? స్కూల్ డేస్‌లో జరిగే నాటకాల్లో పాల్గొనాలంటే సౌకర్యవంతంగా ఉండేది కాదు. నటన గురించి పెద్దగా ఆసక్తి ఉండేది కాదు. అయితే బోర్డింగ్ స్కూల్‌కు మారాక నాకు నటన అంటే ఇష్టం పెరగడం మొదలైంది. అక్కడ వేసే స్టేజ్ షోలలో ప్రధాన పాత్ర పోషించాలనే కోరికతో ఒక నాటకం కోసం ఆడిషన్‌కు వెళ్లాను. ఎంతో ఆశగా వెళ్లిన నాకు తీవ్ర నిరాశ ఎదురైంది. నన్ను తిరస్కరించారు. ప్రధాన పాత్ర కోసం వెళ్లిన నన్ను కేవలం కోరస్ కోసం మాత్రమే ఎంపిక చేయడంతో చాలా బాధపడ్డాను. ఆ బాధను భరించలేక గదిలో ఒంటరిగా ఏడ్చాను- అని తెలిపింది. ఉద్దేశం కాదు.. మాట్లాడిన తీరే తప్పు.. శివాజీ వ్యాఖ్యలపై హర్షవర్ధన్! అయితే ఆ తిరస్కరణ నుంచే నాలో నటన పట్ల మరింత ఇష్టం పెరిగిందని తెలిపింది. అంతే కాకుండా తన కెరీర్ విషయంలో తన తల్లిదండ్రులు బలమైన భూమిక పోషిస్తారని, వారి సూచనలు, సలహాలు పాటిస్తానని తెలిపింది. అంతే కాకుండా సహజమైన నటనకు మాత్రమే తాను ప్రాధాన్యత నిస్తానని ఈ సందర్భంగా స్పష్టం చేసింది. జోయా అక్తర్ రూపొందించిన -ది ఆర్చీస్-తో నటిగా కెరీర్ ప్రారంభించిన సుహానా ప్రస్తుతం తండ్రి షారుక్ ఖాన్ నటిస్తున్న -కింగ్- మూవీలోని ఓ కీలక పాత్రలో కనిపించబోతోంది. సీక్వెల్ సినిమాలో పాటలకే అంత టైమా? సిద్ధార్థ్ ఆనంద్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీకి గౌరీ ఖాన్ ప్రొడ్యూసర్. దీపిక పదుకోన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, అభిషేక్ బచ్చన్, అనిల్ కపూర్, రాణీముఖర్జీ, అర్షద్ వర్సీ, జాకీష్రాఫ్, రాఘవ్ జుయల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ సినిమా ఇదే ఏడాది ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. దీంతో సుహానా ఖాన్ కెరీర్ కూడా కీలక మలుపు తిరిగే అవకాశం ఉందని బాలీవుడ్ వర్గాలు అంటున్నాయి.

# ఉద్దేశం కాదు.. మాట్లాడిన తీరే తప్పు.. శివాజీ వ్యాఖ్యలపై హర్షవర్ధన్!



సెలెక్టివ్ గా పాత్రలు ఎంచుకుంటూ.. తన పాత్రలకు జీవం పోస్తూ మరింత పాపులారిటీ సొంతం చేసుకున్నారు శివాజీ. ఒకప్పుడు హీరోగా ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈయన.. సెకండ్ ఇన్నింగ్స్ లో విలన్ పాత్రలతో అదరగొట్టేస్తున్నారు. ముఖ్యంగా రియాలిటీ షో బిగ్ బాస్ తెలుగులో కంటెస్టెంట్ గా పాల్గొని తన మంచి మనసుతో అందరి హృదయాలను దోచుకున్నారు.. అలాంటి ఈయన ప్రస్తుతం వరుస సినిమాలలో విలన్ పాత్రలు పోషిస్తూ ఆకట్టుకుంటూ అభిమానులకు మరింత చేరువవుతున్నారు. ఇదిలా ఉండగా తాజాగా గత ఏడాది ఒక సినిమా ప్రమోషన్స్ లో భాగంగా మహిళల వస్త్రధారణ పై శివాజీ చేసిన కామెంట్లు పెద్ద దుమారమే సృష్టించాయి. నటిపై పరువునష్టం దావా.. ఏకంగా రూ.100 కోట్ల షాక్! ముఖ్యంగా ఈ వివాదంలోకి అనసూయ , చిన్మయి, నాగబాబు లాంటి సెలబ్రిటీలు కూడా వచ్చి చేరారు. మహిళ కమిషన్ కూడా రంగంలోకి దిగి ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఎట్టకేలకు శివాజీ స్పందించి క్షమాపణలు చెప్పక తప్పలేదు. అయితే ఇప్పుడు తాజాగా శివాజీ చేసిన వ్యాఖ్యలపై ప్రముఖ నటుడు హర్షవర్ధన్ కీలక కామెంట్లు చేశారు. శివాజీ చేసిన మాటలలో ఉద్దేశం సరైనదే కానీ ఆయన మాట్లాడిన తీరు సరిగా లేకపోవడం వల్ల ఈ విమర్శలు వచ్చాయి అంటూ తన అభిప్రాయంగా చెప్పుకొచ్చారు. బన్నీ.. ఆ మూవీ ఉన్నట్టా? లేనట్టా? తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న హర్షవర్ధన్.. స్వేచ్ఛలో దుస్తులు భాగం కావాలి కానీ దుస్తులు మాత్రమే స్వేచ్ఛ కాదని చెప్పుకొచ్చారు. పైగా మహిళల వస్త్రధారణ పై శివాజీ చేసిన కామెంట్లకు ఉదాహరించి కూడా ఆయన క్లారిటీగా చెప్పారు. దొంగల మనసు మార్చడం కంటే నా ఇంటికి తాళం వేసుకోవడం ఉత్తమం. ఎందుకంటే అది నా చేతిలో ఉన్న పని. కాబట్టి నా ఇంట్లో వాళ్లకు జాగ్రత్తగా ఉండండి అని చెప్పడం నాకు సులభం. అంతేకానీ దొంగల్లారా మీరు ఒకసారి ఆలోచించండి.నేను లేని సమయంలో ఒంటరిగా ఉన్న నా వాళ్ళ పై మీరు దాడి చేయకండి అని దొంగలకు మనం ఎలా చెప్పగలం.. గత కొన్ని రోజులుగా సాగుతున్న ఈ అంశంపై కూడా ఆలోచిస్తే ఒక విషయం నాకు అర్థం అవుతుంది సీక్వెల్ సినిమాలో పాటలకే అంత టైమా? ముఖ్యంగా రెండు టాపిక్లను ఎప్పుడూ కూడా కలిపి చూడకూడదు. స్వేచ్ఛ గురించి మాట్లాడితే దాని మీదే ఫోకస్ చేయాలి.. దుస్తుల గురించి మాట్లాడితే వాటిపైనే మాట్లాడాలి. మంచి ఉద్దేశంతో ఏదైనా చెప్పాలనుకున్నప్పుడు మాట్లాడే తీరు సరిగా లేకపోతే వాళ్లు శివాజీ , అనసూయలు అవుతారు. అందుకే ఉద్దేశం సరైనదే అయినా..ఆయన మాట్లాడిన తీరు మాత్రమే తప్పు అంటూ తన అభిప్రాయంగా చెప్పుకొచ్చారు హర్షవర్ధన్. మొత్తానికైతే మోడ్రన్ దుస్తులు ధరించడం మాత్రమే స్వేచ్ఛ కాదు.. వాటి గురించి మాట్లాడే సమయంలో స్వేచ్ఛ అనే పదాన్ని ఉపయోగించకూడదు అని.. ముఖ్యంగా మనం ఉంటున్న ప్రదేశాన్ని బట్టి మన డ్రెస్సింగ్ కూడా ఉంటుంది. దుస్తులు ప్రాంతాన్ని బట్టి మారుతూ ఉంటాయి కాబట్టి ఈ విషయంపై మాట్లాడాల్సిన అవసరం అంతకంటే లేదు అని తన అభిప్రాయంగా చెప్పుకొచ్చారు.

# వెంకీ మామ సూపర్ హిట్..కింగ్ అట్టర్ ఫ్లాప్!





సంక్రాంతి సమరం అంటే టాలీవుడ్ సీనియర్ స్టార్ల దగ్గరి నుంచి క్రేజీ యంగ్ హీరోల వరకు పోటీపడేందుకు రెడీ అయిపోతుంటారు. ఆ సెంటిమెంట్‌తో ఈ సంక్రాంతికి పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, మెగాస్టార్ చిరంజీవి, రవితేజ, శర్వానంద్, నవీన్ పొలిశెట్టి పోటీకి దిగారు. మొత్తం నలుగురు పోటీపడితే ఇందులో ముగ్గురు మాత్రమే విజయం సాధించడం తెలిసిందే. ఇందులో మెగాస్టార్ చిరంజీవి నటించిన -మన శంకరవరప్రసాద్ గారు- గురించి ఇప్పుడు అంతా ప్రత్యేకంగా మాట్లాడుకుంటున్నారు. నటిపై పరువునష్టం దావా.. ఏకంగా రూ.100 కోట్ల షాక్! చిరు చాలా రోజుల తరువాత తన మార్కు టైమింగ్‌తో నటించడం.. సినిమాలోని ప్రతి సన్నివేశం కామెడీ పంచ్‌లతో నిండిపోవడం.. చిరు తనదైన టైమింగ్‌తో ఆకట్టుకోవడంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ప్రత్యేకత ఏర్పడింది. అంతే కాకుండా ఇందులో వెంకీ మామ కీలక గెస్ట్ రోల్‌లో కనిపించడం, చిరు, వెంకీల మధ్య వచ్చే సన్నివేశాలు కూడా చాలా ఫన్నీగా ఉండటంతో ఇద్దరి ఫ్యాన్స్ ఈ మూవీని తెగ ఎంజాయ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా వెంకీ మామ గెస్ట్ రోల్ చేసిన మూవీస్‌పై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. బన్నీ.. ఆ మూవీ ఉన్నట్టా? లేనట్టా? వెంకీ గెస్ట్ రోల్, సపోర్టింగ్ రోల్స్‌లో నటించిన సినిమాలు చాలా వరకు సూపర్ హిట్ అయ్యాయి. కానీ కింగ్ నాగార్జున గెస్ట్, అండ్ సపోర్టింగ్ రోల్స్ చేసిన సినిమాలు అట్టర్ ఫ్లాప్ అయ్యాయని అంటున్నారు. వెంకీ గెస్ట్ రోల్‌లో నటించిన ప్రేమమ్, ఓరి దేవుడా, ఇప్పుడు -మన శంకరవరప్రసాద్‌గారు- సూపర్ హిట్‌లుగా నిలిచాయని, కింగ్ చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆ స్థాయి సక్సెస్‌లని సొంతం చేసుకోలేకపోయాయని కామెంట్‌లు చేస్తున్నారు. నాగార్జున నందిగా నటించిన -బ్రహ్మాస్త్ర- ఫ్లాప్ అయిందని చెబుతున్నారు. ాశ్రీంశీ =ముఃం - ఉద్దేశం కాదు.. మాట్లాడిన తీరే తప్పు.. శివాజీ వ్యాఖ్యలపై హర్షవర్ధన్! ఇక ధనుష్ హీరోగా శేఖర్ కమ్ముల రూపొందించిన -కుబేర-లో నాగ్ దీపక్ తేజ్ అనే సీబీఐ ఆఫీసర్‌గా నటించిన విషయం తెలిసిందే. సినిమాకు భారీ అప్లాజ్ వచ్చినా మేకర్స్‌కి మాత్రం ఎలాంటి లాభాల్ని అందించలేకపోయింది. ఇక సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా నటించిన -కూలీ- మూవీలో సిమోన్ గ్జావియర్‌గా కరుడు గట్టిన విలన్‌గా నటించినా ఫలితం లేకుండా పోయిందని, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ ఫ్లాప్‌గా నిలిచి షాక్ ఇచ్చిందని వాపోతున్నారు. ాశ్రీంశీ =ముఃం - సీక్వెల్ సినిమాలో పాటలకే అంత టైమా? అదే సమయంలో వెంకీ మామ చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్లుగా నిలిచి భారీ వసూళ్లని రాబడుతున్నాయని, రీసెంట్‌గా వెంకటేష్ ఎక్స్‌టెండెడ్ కామియో చేసిన -మన శంకరవరప్రసాద్ గారు- సూపర్ హిట్‌గా నిలిచి రికార్డు స్థాయి వసూళ్లని రాబడుతోందని ప్రశంసలు కురిపిస్తున్నారు. కింగ్ ప్రయోగాల పేరుతో ఫ్లాప్ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వకుండా ట్రెండ్ సెట్టర్ స్టోరీలకు ఓకే చెబితే మంచి సక్సెస్‌లు వరిస్తాయని, ఇకపై స్టార్ కాస్ట్, రెమ్యూనరేషన్‌లకు ఇంపార్టెన్స్ ఇవ్వకుండా మంచి కథలకు, పాత్రలకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రేక్షకులు కోరుకుంటున్నారు.

# సీక్వెల్ సినిమాలో పాటలకే అంత టైమా?

సినిమాల్లో పాటలు లేకపోతే రన్ టైమ్ కూడా చాలా కలిసొస్తుందని, అనవసరంగా సాంగ్స్ ఎందుకని చాలా మంది ఆడియన్స్ ఫీలవుతూ ఉంటారు.




ఈ మధ్య సినిమాల్లో తప్పదు అంటే తప్ప పాటల్ని భాగం చేయడం లేదు. సినిమా ఫ్లో కు పాటలు పంటి కింద రాయిలా మారుతున్నాయని భావించి వీలైనన్ని తక్కువ సాంగ్స్ తోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. అందులో భాగంగానే షూటింగ్ కూడా చేసిన సాంగ్స్ ను మేకర్స్ ఎడిటింగ్ లో సినిమా నుంచి తీసేస్తున్నారు. ఈ మధ్య చాలా సినిమాలు ఈ రూట్ లోనే వెళ్తున్నాయి. సినిమాల్లో పాటలు లేకపోతే రన్ టైమ్ కూడా చాలా కలిసొస్తుందని, అనవసరంగా సాంగ్స్ ఎందుకని చాలా మంది ఆడియన్స్ ఫీలవుతూ ఉంటారు. కానీ త్వరలో రాబోతున్న ఓ బాలీవుడ్ సినిమాలో ఏకంగా ఒకటికి తొమ్మిది పాటలుండటం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. జనవరిలో రిలీజ్ కానున్న అతి పెద్ద సినిమాల్లో బోర్డర్2 కూడా ఒకటి. సన్నీ డియోల్, వరుణ్ ధావన్, దిల్జిత్ దోసాంజ్, అహాన్ శెట్టి ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. నటిపై పరువునష్టం దావా.. ఏకంగా రూ.100 కోట్ల షాక్! రిపబ్లిక్ డే సందర్భంగా బోర్డర్2 రిలీజ్ దేశభక్తి నేపథ్యంలో తెరకెక్కిన బోర్డర్2 రిపబ్లిక్ డే సందర్భంగా రిలీజవుతోంది. బోర్డర్ మూవీకి సీక్వెల్ గా వస్తున్న సినిమా కావడంతో ఆడియన్స్ లో ఈ సినిమాపై మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా మేకర్స్ ఈ సినిమా ఆల్బమ్ ను రిలీజ్ చేశారు. బోర్డర్2 ఆల్బమ్ రన్ టైమ్ మొత్తం 50 నిమిషాలకు పైగానే ఉండటం చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. బోర్డర్2లో 9 పాటలు సినిమాలో 9 పాటలుండటం సోషల్ మీడియాలో పెద్ద డిస్కషన్ గా మారింది. అయితే బోర్డర్2 ఆల్బమ్ పై ఆడియన్స్ నుంచి మిక్స్డ్ రెస్పాన్స్ వస్తోంది. ఈ 9 పాటల్లో కొన్ని బావున్నాయని కొందరు ప్రశంసిస్తుంటే, మరికొందరు యావరేజ్ అని, ఇంకొందరు బోర్డర్2 లాంటి భారీ సినిమాకు ఇంకా మంచి మ్యూజిక్ ఉంటే బావుండేదని తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. బన్నీ.. ఆ మూవీ ఉన్నట్టా? లేనట్టా? పాటలకే 50 నిమిషాలు బోర్డర్2 సినిమా 3 గంటల 20 నిమిషాలుండని ఇన్ సైడ్ టాక్. ఈ రన్ టైమ్ లో సుమారు 50 నిమిషాలు పాటలకే పోతే మిగిలిన రన్ టైమ్ సినిమాకు సరిపోతుందా అని కొందరు ప్రశ్నిస్తున్నారు. అయితే ఆడియన్స్ బోర్డర్2 ఆల్బమ్ లోని సాంగ్స్ కు ఎమోషనల్ గా కనెక్ట్ అయితే ఆ ఎమోషనే వారికి సినిమాపై మరింత ఆసక్తిని కలిగిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒకవేళ మ్యూజిక్ ఎలాంటి ఇంపాక్ట్ చేయలేకపోతే త్వరలో రానున్న ట్రైలర్ పైనే ఆ భారం కూడా పడనుంది. ఏదేమైనా ఏకంగా 9 పాటలున్నాయని రివీల్ అవడంతో బోర్డర్2 వార్తల్లోకెక్కి ఊహించని విధంగా వార్తల్లో నిలిచింది.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559